ఆంధ్ర పత్రిక దినపత్రిక
చందా రేటు
దినపత్రిక — 0—18 పైసలు
(ఆదివారంనాడు వెలువడు పత్రికకూడా 18 పైసలే)

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరమునకు —	రు. 62—80	70—00
ఆరు మాసములకు—	రు. 31—40	35—00
మూడు మాసములకు—	రు. 16—20	18—00
1 మాసమునకు —	రు. 5—40	—

విజయవాడ
మంగళవారం
23-4-74
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 22
పుటలు : 4
వెల : 18 పైసలు

త్వరలో పారంభం!
విజయవాడ పౌరులకు వినూత్న మహదవకాశము
త్రీ ఏస్ బార్&రెస్టారెంట్
చైనీస్ అండ్ ఇండియన్ స్టైల్
(వినోదావిక్టరీ ప్యాలెస్ ప్రక్కన)
విజయవాడ—2 ఫోన్ : 75368

బీహారులో మంత్రులుగా ప్రమాణ స్వీకరణకు ఇద్దరు గైర్హాజరు

'ఇదేం సబ్సిడీ రాయిలా ఉందీ!'
"అది రాయేనే చెల్లీ! యిప్పటి ధరలు చూసి మీ బావగారు గాంధీ పద్ధతంటూ ఈ రాయి తీసుకొచ్చి పడేసారు!"

పాట్నా, ఏప్రిల్ 22: ఇద్దరు కొత్త మంత్రులు నేడు ప్రమాణ స్వీకారం చేయడంతో బీహార్ మంత్రివర్గం బలం 12 కు పెరిగింది. కాని ఇద్దరు సభ్యులు ప్రమాణ స్వీకరణకు గైర్హాజరు అయినారు.

శ్రీ సైదుల్‌టిగ్గ, శ్రీరామపురిప్రసాద్ సింగ్ చేత గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారి ప్రమాణస్వీకారం చేయించారు.

శ్రీ టిగ్గ ప్రభుత్వానికి కొత్త కాదు. గఫూర్ మంత్రి వర్గం పునర్వ్యవస్థీకరణ జరగక పూర్వం పుండిన మంత్రివర్గంలో శ్రీ సింగ్ సభ్యులు.

కొత్త మంత్రులుగా శ్రీ గఫూర్‌చే ఎంపిక చేయబడిన శ్రీ సురేష్‌కుమార్ (దక్షిణమంత్రి కుమారుడు) శ్రీ ఉమేష్‌ప్రసాద్‌వర్మ ఇద్దరూ కొత్తవారు. నేటి ప్రమాణ స్వీకారానికి హాజరు కాలేదు.

శ్రీ సురేష్‌కుమార్ యింకా ఢిల్లీలోనే వున్నారని, శ్రీ వర్మ కాశ్మీర్‌లో వున్నారని తెలుస్తున్నది.

ఇదివరలో ఏకే సేటి ప్రమాణ స్వీకారోత్సవానికి పత్రికా విలేకరులను ఆహ్వానించటం జరగలేదు. ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా ఉన్నతాధికారులు హాజరైన ఈ ప్రమాణ స్వీకారోత్సవం అయిదు నిముషాలలో ముగిసి పోయింది.

——:o:——

'పార్టీ నాయకత్వం మారాలి'

పాట్నా, ఏప్రిల్ 22 : బీహారులో కాంగ్రెసు శాసన సభాపార్టీ నాయకత్వం మారాలని, మంత్రివర్గంలో కొత్తవారికి స్థానం ఖాళీలని 30 మంది కాంగ్రెసు శాసన సభ్యులు నిన్న ఇక్కడ సమావేశమై ఒక తీర్మానంలో కోరారు.

వీరు ముఖ్యమంత్రి గఫూర్ వర్గానికి, అసమ్మతి వర్గానికి చెందని తటస్థ వర్గీయులని పేర్కొనబడింది.

మంత్రి పదవుల పట్ల తమకు ఆసక్తి లేదని ప్రస్తుత క్లిష్టస్థితిలో పార్టీని, ప్రభుత్వాన్ని కాపాడేందుకు మంత్రివర్గంలోకి కొత్త వారిని చేర్చుకొనడం అవసరమని వీరు తమ తీర్మానంలో నొక్కి చెప్పారు. ఈ సమావేశం శ్రీ మహంత్‌రామ్ కిషోర్‌దాస్‌గుహంలో శ్రీ శంకర్‌నాథ్ విద్యార్థి అధ్యక్షతన జరిగింది.

యువ అందోళనకారులు పెక్కుమంది శాసన సభ్యుల రాజీనామాలను బలవంతంగా తీసుకొనడం ద్వారా రాష్ట్రంలో నెలకొంటున్న తీవ్ర పరిణామాల పట్ల 50 మంది కాంగ్రెసు శాసన సభ్యులు నిన్న ఇక్కడ సమావేశమై తమ విచారం వ్యక్తపరచారు.

ఇటీవల మంత్రివర్గంనుంచి తొలగించబడిన శ్రీ కేదార్‌పాండే, శ్రీ శంకర్ దయాల్ సింగ్‌లను అందోళనకారులు ఘెరావోచేసి రాజీనామాలు చేయవలసిందిగా ఒత్తిడిచేశారని, బీహారు కాంగ్రెసుకు అతిక్లిష్టమైన పరిస్థితి ఏర్పడిందని వీరు అన్నారు.

ప్రస్తుత స్థితిలో మంత్రివర్గపునర్నిర్మాణ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని వీరు సూచించారు.

——:o:——

రాజ్యసభ కొత్త సభ్యుల ప్రమాణ స్వీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన 65 మంది కొత్త సభ్యులలోను 60 మంది నేడు రాజ్యసభ 88 వ సమావేశం ప్రారంభమైనప్పుడు ప్రమాణస్వీకారం చేశారు. వీరందరూ ఈ మధ్య జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో గెలుపొందారు. వీరిలో కేంద్రమంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, శ్రీ రాంనివాస్ మిర్దా, మాజీ డిప్యూటీ చెయిర్మన్ శ్రీ బి. మురహరి వున్నారు.

——:o:——

ఇరాక్ - భారత్ ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : ఇరాక్—భారత్‌ల ఆర్థిక, సాంకేతిక, శాస్త్రీయ రంగాలలో పరస్పర సహకారానికి అంగీకరిస్తూ అందుకు సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేశాయి.

గరుడవాహనం గల్లంతు

భద్రాచలం, ఏప్రిల్ 22 : ఇక్కడికి సమీపంలో తిర్వెండిలోని వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన గరుత్మంత వాహనం దొంగిలించబడినట్లు తెలిసింది. ఈ వాహనాన్ని ఇత్తడితో తయారు చేశారు. గత నెలలో జరిగిన కల్యాణోత్సవం నాడు ఈ వాహనం పోయినట్లు కనుగొన్నారు. ఈ వాహనం అనేక శతాబ్దాల క్రిందటిది అని తెలుస్తోంది.

——:o:——

రెండు కాంగ్రెస్‌లు : శ్రీ మద్దూరి సూచన

కర్నూలు, ఏప్రిల్ 22 : శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి శాసనసభ్యుడు, మాజీ—మంత్రి సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇందిరాగాంధి సమాలోచనలు జరుపడంపట్ల హర్షం ప్రకటిస్తూ, త్వరలోనే రెండు కాంగ్రెసు విలీనం సాధ్యం కాగలదన్న ఆశాభావం ప్రకటించారు.

శ్రీ సుబ్బారెడ్డి ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ సంజీవ రెడ్డితోను, కర్నాటకలో శ్రీ వీరేంద్ర పాటిల్‌తోను ప్రధాని సమాలోచనలు జరపాలని సూచించారు.

ప్రధానితో కాంగ్రెసు అధ్యక్షుని చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాల్‌శర్మ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు. వారు భువనేశ్వర్ పార్టీ వ్యవహారాల గురించి చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది.

బీహార్‌లో గఫూర్ మంత్రివర్గం పున్నాళ్ళముందు దక్షిణపా అంధ్రిస్తున వివాదంపై గూడా వారు చర్చలు జరుపనిరట. బీహార్ నాయకులతో తాము జరిపిన చర్చలను గురించి డాక్టరు శర్మ ప్రధానికి తెలియజేశారు.

బీహార్ వివాదం గురించి రేపు కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు చర్చ జరుపుతుంది.

——:o:——

కాంగ్రెస్ అభ్యర్థుల విజయం: ముఖ్యమంత్రి వెంగళరావు విశ్వాసం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవాళ సాయంత్రం 4 గంటలకు కారులో నల్గొండ జిల్లా రామన్నపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ప్రచారం కోసం వెళ్లారు.

నిన్న అలంపురం నియోజక వర్గంలోని అనేక సభలలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ టి. రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలని మాట్లాడి ఈ ఉదయం 5 గంటలకు హైదరాబాదు వచ్చారు. మొన్న, అటు మొన్న లక్ష్మిపేట నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కిషన్‌రావుకు అనుకూలంగా అనేక సభలలో ముఖ్యమంత్రి మాట్లాడి వచ్చారు. ఈ రెండు నియోజక వర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులు అఖండమైన మెజారిటీతో నెగ్గుతారని ఆయన చెప్పారు.

ఆయుధాలకోసం రష్యాపై ఆధారపడబోము: సాదత్ ప్రకటన

న్యూయార్క్, ఏప్రిల్ 22: ఆయుధాల కోసం రష్యాపై పూర్తిగా ఆధారపడే పరిస్థితికి తాము స్పష్టి చెప్పామని ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ 'న్యూయార్క్ టైమ్స్' విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

ఆయుధాల కోసం రష్యా పై పూర్తిగా ఆధారపడుతుంటే తమదేశాన్ని కీలు బొమ్మగా చేయడానికి రష్యన్లు ప్రయత్నిస్తున్నారని, ఇందుకు తాము సమ్మతించబోమని ఆయన అన్నారు.

అమెరికా తమకు ఆయుధాలు విక్రయిస్తే సంతోషిస్తామని, అంతే గాక రష్యన్లు కూడా ఆయుధాలు విక్రయించినా తాము సంతోషిస్తామని సాదత్ చెప్పారు.

తాము విబంధ విధానాన్ని అనుసరించదలచామని అమెరికాతో సంబంధాలు మెరుగ్గా పరుచుకున్నంత మాత్రాన రష్యాతో తన సంబంధాలు దెబ్బతినగలవని భావించడం లేదని ఆయన అన్నారు.

గత అక్టోబరు యుద్ధానంతరం తాము ఆయుధాలకోసం రష్యాకు నాలుగు సార్లు విజ్ఞప్తులు చేశామని అయినా ఇంతవరకు ఫలితం దక్కలేదని సాదత్ పేర్కొన్నారు.

నెవిన్ నేడే ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : పాకిస్తాన్‌లో పర్యటన అనంతరం బర్మా అధ్యక్షుడు నెవిన్ రేపు ఇక్కడకు వస్తారు. ఆయన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో ప్రముఖమైన సంభాషణలు జరుపగలరని భావించబడు తున్నది.

బర్మా నాయకుడు ఢిల్లీలో నాలుగు రోజులు ఉన్న తర్వాత బంగ్లాదేశ్ వెడతారు. నెవిన్ వెంట ఉన్నతాధికార ప్రతినిధివర్గం వస్తున్నది.

25 మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తల నిరశనదీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 22 : 25మంది సగరయువజన కాంగ్రెస్ కార్యకర్తలు నేడు సచివాలయం సమీపంలో ఒక రోజు నిరాహార దీక్ష జరిపారు.

ఏప్రిల్ 20 న ప్రారంభమైన యువజనుల కొర్కెలవారం సందర్భంగా ఈ ప్రదర్శనలు జరిగాయి.

చౌకధరలకు ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువుల సరఫరా, విద్యా సంస్కరణలు చౌకరేట్లకు పాట్యగ్రంథాల సరఫరా, అనీతి ఆరోపణలను గురించి పరిశీలనకు ప్రజా ట్రిబ్యునల్స్, లేక దర్యాప్తు సంఘాల ఏర్పాటు అక్రమ నిల్వదారులు, బ్లాక్ మార్కెట్‌దారులు ఇతర జాతీయ వ్యతిరేకశక్తులకు మరణ శిక్ష విధింపువంటివి వీరి కోర్కెలలో గలవు.

30 శాతం ప్రభుత్వోద్యోగుల అగచాట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 22: రాజధానిలోని ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్న ఉద్యోగులలో సుమారు 30 శాతం మంది వడ్డీ వ్యాపారస్తులు పెట్టే అగచాట్లకు గురి అవుతున్నారని ఇటీవల జరిపిన సర్వేలో వెల్లడయింది.

కొన్ని కార్యాలయాలలో గెజిటెడ్ ఆఫీసర్లకు కూడా అప్పులిచ్చే ఉద్యోగులు వున్నట్లు తేలింది.

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉద్యోగుల నుంచి గత ఒకటిన్నర నెలలుగా వచ్చిన ఫిర్యాదులు కారణంగా 23 మంది వడ్డీ వ్యాపారస్తులను 1 వ పోలీస్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ అరెస్టు చేశారు. లైసెన్సులు లేకుండా వడ్డీ ఇస్తూ, ఆఫీసులలోనికి బౌరబడి, అప్పులు పుచ్చుకున్న వారిని బాధిస్తున్నందుకు ఈ అరెస్టులు జరిగాయి.

ఒక లైసెన్సు పై 16 మంది పటాసులు వడ్డీవ్యాపారం చేస్తున్నారని దర్యాప్తులో తేలినట్లు పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ బాబ్జీ నిన్న చెప్పారు. ఒక పటాసు రు. 2 వేలు అప్పు ఇచ్చి గత ఆరేళ్లలో రు. 35 వేలు వసూలు చేయడం జరిగింది.

పాత బస్తీలో దాదాపు వేయిమంది హామాలీలు ఉన్నట్లు సర్వేలో తెలిసింది. వీరు ఉదయం పనిలోనికి 75 పైసలు తీసుకుని, సాయంకాలం గుడిసెలకు తిరిగి వచ్చిన తర్వాత 25 పైసల వడ్డీతోరూపాయి చెల్లిస్తారు. వీరు రోజుకు అర్జించే సొమ్ము రు. 2, లేదా రు. 3 ఉంటుంది.

పోలీసు నిఘా ఇప్పుడు ఉండడంతో ఆయా ఆఫీసులకు కొందరిని కమిషన్ ఏజంట్లుగా పెట్టి, జీతాల రోజున సొమ్మును వసూలు చేస్తున్నారు.

వడ్డీ వ్యాపారస్తులు మధ్యవర్తుల ద్వారా ఆఫీసులకు వస్త్రాలను పంపి, అమ్మి, ఆ డబ్బును వడ్డీలో సహా జీతాల రోజున వసూలు చేయడం కూడా జరుగుతోంది.

అప్పు పుచ్చుకున్న వారు ఏమీ ఫిర్యాదులు చేయకపోవడం వల్ల వడ్డీ వ్యాపారస్తుం పై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోతున్నారని పోలీసు అధికారి చెప్పారు.

అయితే సచివాలయంలోని ఒక ఉద్యోగి సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌కు ఫిర్యాదు చేస్తూ తాను రు. 2 వేలు అప్పు పుచ్చుకొని దానిపై ఇంతవరకు రు. 14 వేలు చెల్లించానని, వడ్డీ వ్యాపారి ఇంకా వడ్డీ కోసం ప్రయత్నం చేస్తున్నాడని తెలిపాడు.

జంటనగరాలలో మార్వాడీలు, తంజాలాలు, పటాన్‌లు, సర్దార్జీలు మొదలైన వారు వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. వీరికి వడ్డీ తప్ప అసలు అక్కర లేదు. వడ్డీ ఆఫీసు ఆఫీసుకు మారుతుంది.

గోధుమలు అమ్మకం ధర తగ్గించరట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : కొత్త గోధుమల విధానం కింద ఎంత మొత్తం గోధుమలను సేకరించ వచ్చునో, అప్పుడే అంచనా వేసి చెప్పడానికి సాధ్యపడదని వ్యవసాయ శాఖలో మంత్రి శ్రీ ఎ. పి. షిండె నేడు లోక్‌సభలో శ్రీ బి. వి. నాయక్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆహార ధాన్యాల వ్యాపారుల సంఘం అంచనా వేసినట్టు 50 లక్షల టన్నులను సేకరించ వచ్చునే అంచనా ప్రతిపదికపై ప్రభుత్వం ముందుకు పోవడం లేదన్నారు. వ్యాపారులతో ప్రత్యక్షంగాకాని పరోక్షంగా కాని వచ్చిన సమాధానం ప్రాతిపదికగా కొత్త గోధుమల విధానం రూపొందించారనే ఆరోపణలను అయన ఖండించారు.

వ్యాపారులమీద 50 శాతం లెవీ అనేది చట్టబద్ధమైనదిగా అమలు జరుగుతుందన్నారు.

శ్రీ వాజపేయ్ ప్రశ్నకు మంత్రి శ్రీషింగ్ సమాధానమిస్తూ వ్యాపారులు గోధుమల లెవీ చెల్లించిన తర్వాత, మిగిలిన సరుకును బహిరంగ మార్కెట్‌లో చిత్తం వచ్చిన ధరకు అమ్ముకొనటానికి వీలులేదని, 'వ్యాపారులు అమ్ముకునేధరకు గరిష్ట పరిమితి అనేది ఉంటుంది" అని ప్రకటించారు.

బియ్యం సేకరణ విధానంలో మార్పును తలపెట్టడం లేదని కూడా మంత్రి స్పష్టం చేశారు.

చౌక డిపోల్లో గోధుమ ధర

చౌక డిపోలలో గోధుమల అమ్మకం ధర క్వింటాల్‌కు రు 125 గా వున్నదానిలో కేంద్రం సబ్సిడీ ఏడు రూపాయలు కేంద్రం సబ్సిడీ చేరవుంది కనుక చౌక డిపోలలో విక్రయం ధరను తగ్గించే అవకాశం లేదని మంత్రి శ్రీ షిండే స్పష్టం చేశారు. ధాన్యాల సబ్సిడీ కింద రు. 100 కోట్లు కేటాయించారని, అంతకు మించిన మొత్తాన్ని ఆర్థిక వ్యవస్థ భరించలేదని కూడా ఆయన గట్టిగా చెప్పారు.

డిపోలలో ధర రకాలను బట్టి రు. 90, రు. 96గా వుండేదని, ఇప్పుడు దానిని క్వింటాల్‌కు రు. 125కి పెంచారని, రైతులకు లాభదాయకమైన ధర వుండేట్టు చేసే దృష్టితో ఈ రేటు నిర్ణయించారని వివరించారు.

గోధుమ సేకరణ సంతృప్తికరంగా జరగనందున, బలహీన వర్గాలకు తక్కువ ధరకు గోధుమ సప్లయి చేయవలసిన అవసరంవున్నందున, ప్రస్తుతం అనుసరిస్తున్న గోధుమల విధానంలో మార్పు జరగగలదా అన్న ప్రశ్నకు మంత్రి శ్రీ షిండే సమాధానమిస్తూ అలాంటి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదన్నారు. అయితే బలహీన వర్గాలకు కొత్త రేటు ప్రకారము గోధుమలు పంపిణీ సప్లయి చేయడానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయగలదన్నారు.

పంపిణీ ఏర్పాట్లు కింద ప్రభుత్వం ఖర్చు 40 శాతంగా చాలా హెచ్చుగా వున్నదన్న వాదనను మంత్రి నిరాకరించారు. భారత ఆహార సంస్థ నిర్వహణ ఖర్చు క్వింటాల్‌కు రు. 32 లుగా వున్నట్టు అంచనా వేశారని వివరించారు.

సాగర్, పోచంపాడు ఆయకట్టు ప్రాంతాల్లో గిడ్డంగులనిర్మాణం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 22 : కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నల్గొండ జిల్లాల్లోని నాగార్జునసాగర్ ఆయకట్టుప్రాంతంలో 20000టన్నుల నిల్వశక్తిగల 10 గిడ్డంగులను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని సిద్ధం చేసింది.

అధికార ప్రతినిధి యీ విషయాన్ని నేడు వెల్లడిస్తూ గిడ్డంగుల నిర్మాణానికి 28.5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు.

కరీంనగర్, నిజామాబాద్‌జిల్లాలలోగల పోచంపాడుఆయకట్టు ప్రాంతాలలో 12 వేల టన్నుల నిల్వశక్తి గల అయిదు గిడ్డంగులను నిర్మించనున్నారు. వీటికి 16.85 లక్షలు ఖర్చు కాగలదని ఆయన తెలిపారు.

——:o:——

5వ ప్రణాళికలో మార్కెటింగ్‌కమిటీలకు సబ్సిడీ చెల్లింపు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 22 : రు. 10.4 లక్షల ఖర్చుతో వాణిజ్యసంటలను వ్యవసాయ క్షేత్రస్థాయిలో వర్గీకరణ చేయటానికి ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపబోతున్నది.

అధికార ప్రతినిధి నేడు యీ విషయాన్ని తెలియజేశారు. అయిదవ ప్రణాళికాకాలంలో మార్కెటింగ్‌కమిటీలకు 15000 రూపాయలచొప్పున సబ్సిడీ యివ్వటానికి ప్రణాళికలో 10.25 లక్షలను కేటాయించినట్లు ఆయన తెలిపారు.

అయిదవ ప్రణాళికలో వ్యవసాయశాఖవారు ఏర్పాటుచేసిన మార్కెటింగ్ సహకారసంస్థలకు 1.90 లక్షలు కేటాయించినట్లు కూడ ఆయన తెలిపారు.

కేంద్ర విశ్వవిద్యాలయం: మేలో ముఖ్యమంత్రి చర్చలు

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 22 :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మే మొదటి వారంలో ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో కేంద్ర విశ్వవిద్యాలయం స్థాపన స్వరూపాల గురించి మాట్లాడతారు. ఆయన మే 6 న ఇక్కడి నుంచి బయల్దేరి 7, 8, 9 తేదీలలో అక్కడ వుండి తొమ్మిది సాయంత్రానికి తిరిగివస్తారు.

ముఖ్యమంత్రి ఆంతరంగిక కార్యదర్శి శ్రీ రావు సాహెబ్ అధికార స్థానంలో కేంద్ర ఉద్యోగులతో మాట్లాడడానికి రేపు ఢిల్లీ వెడుతున్నారు. కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటుచేస్తే ఏయే రూపాలలో కాదుస్తుందని ప్రధాని ఇక్కడకు వచ్చినప్పుడు చెప్పివున్నారు.

——:o:——

సిక్కిం కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటి

గాంగ్‌టక్ ఏప్రిల్ 22 : సిక్కింలో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికలలో సిక్కిం కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీ వచ్చింది.

మొత్తం 32 స్థానాలలోను 18 స్థానాల ఫలితాలను ప్రకటించారు. సిక్కిం కాంగ్రెస్‌కు 17 స్థానాలు లభించాయి. ఇందులో మూడు స్థానాలలో పోటీ లేకుండా సిక్కిం కాంగ్రెసు అభ్యర్థులు నెగ్గారు. సిక్కిం నేషనల్ పార్టీకి ఒక స్థానం లభించింది.

వైద్యశాఖ డైరెక్టరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 22: వైద్యశాఖలో జరిగిన అక్రమాల గూర్చి ప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఎస్. రామేశన్. డాక్టర్ రావు వేంద్రరావుకు అక్రమప్రవేశాలతో నిమిత్తం లేదని వైద్యశాఖామంత్రికి నివేదిక సమర్పించినందున, ఆయన వైద్యశాఖ డైరెక్టరుగా ప్రభుత్వంచేత నియమింపబడతారని రూఢిగా తెలుస్తున్నది. ఇప్పుడు వైద్యశాఖ డైరెక్టరుగా వున్న శ్రీ స్వామి అదనపు డైరెక్టరుగా నియమింపబడవచ్చు.

వైద్యశాఖ వైద్యకళాశాల ప్రధాన అధ్యాపకులకు కూడా దానితో సంబంధం లేదని కార్యదర్శి తన నివేదికలో తెలిపినందున వారిపై ఆరోపణలు నిరాధారమని తేలినట్లే. కార్యదర్శి నివేదిక వైద్యమంత్రి నుంచి ఒకటి రెండు రోజులలో చేరాక, ప్రభుత్వస్థాయిలో ఖరారు, ఉత్తర్వులు జారీఅయి, నివేదిక ప్రకారం చర్య తీసుకోవలసినవారిపై చర్య తీసుకుంటారు.

రాష్ట్రపతి

గౌహతి, ఏప్రిల్ 22 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అరుణాచల్‌ప్రదేశ్ నుంచి నిన్న సాయంకాలమే ఇక్కడికి రావలసింది. కాని వాతావరణం సరిగా లేనందున ఆయన ప్రయాణాన్ని సోమవారానికి వాయిదా వేసుకున్నారు. రాష్ట్రపతి 23వ తేదికి రాజధానికి చేరవలసి వుంది.

హరిశ్చంద్ర నాటక ప్రదర్శనంపై ఆంక్ష

మధురై, ఏప్రిల్ 22 : "హరిశ్చంద్ర" అనే నాటకంలోని కొన్ని భాగాలు హరిజనులను కించపరచేవిగా వున్నవనే ఫిర్యాదుపై దక్షిణ మధురై—రామనాడ్ జిల్లా పోలీసులు ఆ నాటకం ప్రదర్శింపబడకుండా వెంటనే తగిన చర్య తీసుకున్నారు.

ఒక సందర్భంలో పోలీసులు అస్పృశ్యతా నివారణ చట్టంలోని 7 (1) కింద కేసును రిజిస్టరు చేశారు. అయిదుగురిపేద కోర్టులో కేసు వేశారని కూడా ఆ పోలీసు కార్యాలయం వారు పత్రికా ప్రకటన చేశారు.

మరి రెండు సందర్భాలలో హరిజనులను కించపరచే భాగాలను మినహాయించి మిగిలిన నాటకప్రదర్శనకు పోలీసులు అనుమతించారు.

బెంగాల్ పౌర సంఘం

కలకత్తా, ఏప్రిల్ 22 : పశ్చిమ బెంగాల్ పౌర సంఘం అనే కొత్త సంఘం ఒకటి ఇక్కడ ఏర్పాటైనది. అందరికీ అవకాశం కలుగు నట్లు కొన్ని నివాసాలలో రాష్ట్ర వ్యాపితంగా శాంతియుతంగా ఉద్యమ నిర్వహణ ఈ సంఘం లక్ష్యంగా వుంది.

సంస్థ కాంగ్రెసు నాయకురాలు కుమారి అభయైతి ఈ సంఘం సంయుక్త కార్యదర్శి ఒక ప్రకటన చేస్తూ, ఆకలి—అవినీతి—పేదరికం నుంచి ప్రజలకు విముక్తి కలిగించడం ఈ సంఘం ప్రధాన లక్ష్యమని చెప్పారు.

జూనియర్ కళాశాలలో ఉపాధికల్పన కోర్సులు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 22 : వచ్చే విద్యా సంవత్సరం నుంచి జూనియర్ కళాశాలల్లో ఉపాధికల్పన విద్యాకోర్సులను ప్రారంభించే విషయమై తగుసూచనలుచేసేందుకు నిపుణుల సంఘాన్ని నియమిస్తున్నామని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నిన్న యిక్కడ చెప్పారు.

కాదికూడా ప్రభుత్వజూనియర్ కళాశాల వార్షిక దినోత్సవం సందర్భంగా జరిగిన సభలో విద్యామంత్రి ప్రసంగిస్తూ జూనియర్ కళాశాలల సిబ్బంది సాధకబాధకాలు ఏమిటో తనకు తెలుసునని, వాటిని శీఘ్రగతిని పరిష్కరించగలనని అన్నారు.

విద్యాశాఖ డైరెక్టరు శ్రీ వి. రామచంద్రన్ సభకు అధ్యక్షత వహించారు. ఎం. ఎస్. సి. శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం కూడా ప్రసంగించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. రామకృష్ణారావు వార్షిక నివేదిక సమర్పించారు. అధ్యాపకులు ఎ. ఎబనజార్, జె. రాములు, ఎం. కృష్ణమూర్తి ప్రభృతులు కూడా ప్రసంగించారు.

——:o:——

మహబూబ్‌నగర్‌లో బుణాల పంపిణీ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 22 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న మహబూబ్‌నగర్ టవున్‌హాలులో జరిగిన సభలో యూనియన్ బ్యాంకువారు యిచ్చిన బుణాలను వనస్థలి, బజ్జినపల్లి గ్రామస్థులకుపంచి పెట్టారు. ఒక్కొక్కరికి రూ. 500చొప్పున 252000 రూపాయలను యిచ్చారు.

నిరుద్యోగి అయిన విద్యాధికునికి ఎరువుల వ్యాపారం చేసుకోడానికి రూ. 25వేలుయిచ్చారు. ఒక ఫోటో గ్రాఫరుకు రవ. 10 వేలు యిచ్చారు. ఒక రిక్షావాలాకు రిక్షా కొనుగోలు కొసం రూ. 800 యిచ్చారు.

పరిశ్రమల శాఖను మోసం చేయబోయిన వ్యక్తి అరెస్టు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 22 : పులావా పూల్‌కు చెందిన కళ్యాణం నరసింగరావు అనే చిన్న కాంట్రాక్టరు సిమెంటు పర్మిట్‌కోసం దొంగసంతకాలతో పరిశ్రమలశాఖను మోసం చేయడానికి ప్రయత్నించారు.

పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ దుర్గారెడ్డికి అనుమానం వచ్చి వెర పరిశోధక శాఖ డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీ పి. జగన్మోహన్‌కు వ్యవహారాన్ని నివేదించారు.

శ్రీ జగన్మోహన్ యుక్తిగా వలవన్నారు. నరసింగరావు ఆ వలలోపడి, పోలీసులకు దొరికిపోయాడు. ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. గోపాలకృష్ణరావు, ఎస్. ఐ. శ్రీ బి. నరసింగరావు సహాయంతో పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ పి. జగన్మోహన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ బి. మల్లారెడ్డి పర్యవేక్షణలో కేసును దర్యాప్తు జరిపారు.

అహమ్మదాబాదు, ఏప్రిల్ 22 : గుజరాత్‌లో సెకండరీ పాఠశాలలకు ఆరువారాల వేసవి సెలవులు ఇదివరలో నిర్ణయించినట్టు మే 18నుంచికాక 6వ తేదీనుంచే ఇస్తున్నారట.

అమెరికా కొత్తఆహారవిధానం

పియోల్, ఏప్రిల్ 22 : అమెరికా ధాన్య సరఫరా ఇకమీదట సహాయవర్తి మద్దతుగా కాకుండా వాణిజ్య పరంగా వుంటుందని అమెరికా వ్యవసాయ మంత్రి శ్రీ ఎరల్ బట్జ్, దూరప్రాచ్య పర్యటనలో ఆరు దేశాలను సందర్శించిన అనంతరం గతరాత్రి ఇక్కడ విమానాశ్రయంవద్ద విలేఖరులను కలుసుకున్నప్పుడు చెప్పడంచారు.

అయితే పి. ఎల్. 480 కార్యక్రమం క్రింద నిర్వహిత దేశాలకు అమెరికా చేస్తున్న ఆహార సహాయ కార్యక్రమము, తక్కువ వడ్డీ, దీర్ఘకాలిక పరపతిపై ఆహార సరఫరా కార్యక్రమాలను నిలిపివేయటం జరగదని శ్రీ బట్జ్ విశదం చేశారు. జాతీయ భద్రత మానవత ప్రయోజనాలను కొనసాగించేందుకు యీ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.

శ్రీ బట్జ్ తమ ఈ ఆసియా పర్యటనలో మనిలా బాంకాక్, తాయ్‌పే, హాంకాంగ్, టోక్యో పియోల్ దర్శించారు.

అయితే ఈ నూతన విధానం ఇప్పుడే అమలు జరగదని 1975 జూన్‌నాటికి వాణిజ్య అవసరాలకుమించి అమెరికాలో పంట పుష్కలంగా పండుతుందని ఆశిస్తున్నందువల్ల అప్పటినుంచి పి. ఎల్. 480 క్రింద ధాన్యపు రవాణా పునరుద్ధరించ బడగలదని వ

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. చైత్ర శు. పాడ్యమి: 1974 వ సం. ఏప్రిల్ 23 మంగళవారం
మంగ: శుద్ధ పాడ్యమి: వ. 2.27, భరణి: రా. 11.43, వర్జ్యం: ఉ. 9.46 మొదలు 11.19 వరకు.

1974 వ సం. ఏప్రిల్ 24 బుధవారం
బుధ: శు. విదియ: వ. 12.47, కృత్తిక: రా. 10.41, వర్జ్యం: వ. 11.12 మొదలు 12.44 వరకు.

శవలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నవనర యుత్పియము తన మనంబునకగు దా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. చైత్ర శు. పాడ్యమి:
మంగళవారం

ఆంధ్రప్రదేశ్‌కి ఎరువులు

—:o:—

ఆంధ్రప్రదేశ్‌కి సుమారు రెండున్నర లక్షల నత్రజనితో సమానమయిన ఎరువులు కావాలని అంచనా వెయ్యటంజరుగగా, కేంద్ర ప్రభుత్వం ఈ మొత్తంలో సగం కన్నా తక్కువ మొత్తాన్ని ఇవ్వటానికి నిర్ణయించుకుంటిట. ఈవేడు బియ్యం సేకరణ విషయంలో ఆంధ్రప్రదేశ్ తనకు కేటాయించిన మొత్తాన్ని ఇవ్వగలిగింది. ఇప్పుడు ఎరువుల సరఫరా బాగా పడిపోతే సైన సంవత్సరం బియ్యం సేకరణ దెబ్బతినవచ్చునని ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రికి తెలియచేశారుట. ఈ సందర్భంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు వివిధ రాష్ట్రాలకి జరిగే ఎరువుల కేటాయింపులు అంత సక్రమంగా లేవన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారుట. ఆంధ్రప్రదేశ్‌లో సాగుబడిఅవుతున్నభూమి వైశాల్యం తమిళనాడులో సాగుబడి అవుతున్న భూమి వైశాల్యం కన్నా కొన్ని రెట్లు అధికం అయినప్పటికీ ఎరువుల కేటాయింపు తగిన నిష్పత్తిలో లేదన్న ఆరోపణ ఇంతకు ముందే వెలువడింది. దక్షిణ ప్రాంతంలో ఎరువుల ఉత్పత్తి అంకెలని పరిశీలించినట్లయితే, అవి వివిధ రాష్ట్రాలలో వాటి వాడకానికి తగినట్లు లేవనిపిస్తుంది. వ్యవసాయానికి ఎక్కువ ప్రాముఖ్యతని ఇచ్చే రాష్ట్రాలలో ఎరువుల కర్మాగారాల స్థాపనకి అధికప్రాముఖ్యతని ఇవ్వటం న్యాయంగా తోస్తుంది. భారత దేశంలో ఎరువులరవాణావిషయంలో కూడా అయోమయంగాఉండే పద్ధతులు అనుసరింపబడుతున్నాయని నిపుణులు ఎందరో హెచ్చరిస్తూనే ఉన్నారు. పెట్రోలు, బొగ్గు కొరతల ఫలితంగా ఉత్పత్తి ఖర్చులతో బాటు రవాణా ఖర్చులు కూడా అధికం అవుతున్న ఈ రోజులలో పంపిణీ పద్ధతులని మెరుగుపరచటం అవసరం. ఇటీవల బెంగుళూరులో మాట్లాడుతున్నప్పుడు కేంద్ర వ్యవసాయశాఖ ఎరువుల కమీషనరు డా. ఎన్. ఆర్. బారువా సలభయి అయిదు "కంపోస్ట్" ఎరువుల కర్మాగారాలు నెలకొల్పబడుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి కర్మాగారాలు కొన్ని త్వరలో పనిచెయ్యటం మొదలుపెట్టగలవని ఆశించాలి. నేటి పరిస్థితులని దృష్టిలో ఉంచుకుని ఆలోచించినట్లయితే కేంద్రప్రభుత్వమిస్తున్న హామీలు నెరవేరటం అంత తేలిక కాదనిపించకతప్పదు.

అభివృద్ధి లక్ష్యాల సాధనకై నూతనవ్యూహం: ధర్ సూచన

త్రివేండ్రం, ఏప్రిల్ 22 : అభివృద్ధి లక్ష్యాలను సాధించాలనే నూతనమైన రాజకీయ వ్యూహాన్ని నిర్మించవలసిన అవసరం వున్నదని కేంద్రప్రణాళికామంత్రి శ్రీ డి. పి. ధర్ నిన్న ఇక్కడ అన్నారు.

ఈ వ్యూహం ఉత్పత్తికి బాధ్యతైన వర్గాల సామాజిక పాత్రను పెంపొందించేదిగా వుండాలని ఆయన చెప్పారు.

కేరళ విశ్వవిద్యాలయంలో రామస్వామి మొదలియార్ స్మారకోపన్యాసంలో ప్రసంగిస్తూ దేశంలో శాంతియుత మార్గాల ద్వారాను ప్రజల సమ్మతితోనూ ఆర్థిక సామాజిక రంగాలలో విప్లవం తీసుకురాదలచుకున్నందువల్ల, సమాజంలో మార్పును కోరే వర్గాలను రాజకీయంగా సమీకరించవలసి వున్నదని ఆయన అన్నారు. అలాగే ఉత్పత్తికి దోహదపడని ఇతరుల పై ఆధారపడివుండే వర్గాల పాత్రను అణచవలసి వున్నదని కూడా ఆయన చెప్పారు.

పారిశ్రామిక రంగంలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ఇంకా కూడా ప్రయోజనకరంగ వున్నదని, అయితే ప్రైవేట్ రంగంలో పెట్టుబడి పద్ధతిలోను, దోరణిలోను తీవ్రమైన మార్పులు రావాల్సి దానిలో సందేహం ఏమీ లేదన్నారు. ప్రైవేట్‌రంగం సమాజానికి ప్రయోజనకరమైన వస్తువులనే వుత్పత్తి చేయాలన్నారు. పెట్టుబడికి లాభార్జన ఒక్కటే లక్ష్యం కారాదన్నారు.

కార్మిక యాజమాన్య సంబంధాల గురించి ప్రస్తావిస్తూ యాజమాన్యంలో అన్ని స్థాయిలలోనూ కార్మికులు పాల్గొనే అవకాశం వుండాలని ఆయన అన్నారు.

—:o:—

ప్రజా ప్రదర్శన వాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: ఏడు ప్రతిపక్ష పార్టీలు కలసి పార్లమెంటు వద్ద ప్రజా ప్రదర్శన జరపాలన్న ప్రతిపాదన వాయిదా వేయబడిందని ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ రాజనారాయణ నిన్న ఇక్కడ విలేకరులకు చెప్పారు.

ఈ ఏడు పార్టీలు విడివిడిగా ఒక పార్టీని స్థాపించాలని ఇటీవల తీర్మానించుకున్నాయి.

రైల్వే ఉద్యోగుల సమ్మె తలపెట్టినందున, బీహార్‌లో పరిస్థితి అధ్వాన్నమవుతున్నందున ప్రజా ప్రదర్శన కార్యక్రమం వాయిదా పడిందని రాజనారాయణ వివరించారు.

ప్రస్తుత ప్రభుత్వంలో అవినీతి, అసమర్థత పాలన, ఎన్నికలలో మోసాలు స్పష్టంగా బి. కె. డి. అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ నాయకత్వాన మే 10 వ తేదీన పార్లమెంటు ముందు ప్రజా ప్రదర్శన జరుపనున్నారని.

5 వ పంచవర్ష ప్రణాళికపై డాక్టర్ మిన్హాస్ నిశిత విమర్శ

బొంబాయి, ఏప్రిల్ 22 : అయిదవ ప్రణాళిక "కాగితం పై మాత్రమే కనబడే లక్ష్యాల గారడీ" అని, దారిద్ర్యం తొలగింపు స్వావలంబన అనే దాని రెండు లక్ష్యాలు యీ వరకు నించే చావు దెబ్బ తింటున్నాయని ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త, ప్రణాళికా సంఘం మాజీ సభ్యుడు డాక్టర్ బి. ఎస్. మిన్హాస్ నిన్న పేర్కొన్నారు.

స్వావలంబన పేరుతో భారత్ నిరంతరం విదేశీయుల మీద— దయా దక్షిణం గలవారు, ద్వేష బుద్ధి గలవారి మీద— ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడవచ్చునని భారత్‌కు ఎదురవుతున్న నిజమైన ప్రమాదం యిదేనని ఆయన నిన్న యిక్కడ "భారత్‌లో ఆర్థిక విషయక ధోరణులు" అన్న అంశం పై ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

వస్తు వ్యాపారులనుంచి డబ్బు తీసుకుని వారి కబంధ హస్తాలనుండి ఎన్నటికీ బయటపడలేని స్థితికి రైతులు వస్తారని, విదేశీ సహాయం విషయంలో భారత్ అదే స్థితిలో వున్నదని ఆయన అన్నారు.

తప్పు విధానాలవల్ల, ఆర్థిక సంబంధమైన శిక్షణ లోపించడం వల్ల సంభవించిన, నిత్య లోపమైన ద్రవ్యోల్బణం దీనికి మూలకారణమని డాక్టర్ మిన్హాస్ అన్నారు.

చమురు సంక్షోభం భారత్ యిబ్బందులను పెంచిందని ఆయన చెప్పారు. అయితే చమురు సంక్షోభం గాని, ద్రవ్యోల్బణం గాని ఆకస్మిక పరిణామాలు కావని ,యితరదేశాలు ఈ సమస్యలను పరిష్కరించుకుంటుంటే మన దేశంలో సకాలంలో తగినంతగా వాటికి తగ్గట్టు వ్యవహరించడం లేదని ఆయన విమర్శించారు.

వ్యతిరేక దోరణిలో మాట్లాడిన వాడిపైనంటనే ఏదో ముద్ర వేసి, నోరు మూయించే రాజకీయ వాతావరణం దేశంలో ఏర్పడివున్నదని, తమను ఆ విధంగా నోరు మూయించడం సాధ్యం కాదని డాక్టర్ మిన్హాస్ పేర్కొన్నారు.

ప్రేమకలాపాలు

రోమ్, ఏప్రిల్ 22 : విడిపోయిన దంపతులలో ఎవరూ కూడ విడాకుల తరువాత ప్రేమకలాపాలు సాగించరాదన్న నిషేధాన్ని ఇటలీ రాజ్యాంగ వివరణ న్యాయస్థానం నిన్న రద్దు చేసింది.

ఇంతవరకు విడిపోయిన దంపతులలో ఎవరూ కూడా మరొకవ్యక్తితో ప్రేమకలాపాలు సాగించరాదని రాజ్యాంగంలో నిబంధన ఉంది. అయితే యీ నిబంధనను ఎవరూ పాటించకపోవటం ఇటలీలోమామూలే.

—:o:—

కొచ్చిన్, ఏప్రిల్ 22 : జీవితావసర వస్తువుల సేకర పంపిణీ ప్రభుత్వంద్వారా జరగాలని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం తీర్మానించింది.

మరో 734 మంది యుద్ధ ఖయిదీలు పాక్‌కు తరలింపు

జలంధర్, ఏప్రిల్ 22 : పాక్‌యుద్ధ ఖయిదీల స్వదేశం తరలింపు తుదిదశ తొలి రోజున 734 మంది యుద్ధఖయిదీలను భారతదేశం, అమృతసర్ సమీపంలోని వాఘా చెక్‌పోస్టుగుండా పాకిస్థాన్‌కు పంపించింది.

ఈ బట్చులో 41 మంది ఆఫీసరులూ, 670 మంది ఇతర స్థాయిలకు చెందిన వారూ 23 మంది పౌర నిర్బంధితులూ వున్నారు.

వివిధ రకాలైన కారుణ్య కారణాలని పురస్కరించుకొని 1973 సెప్టెంబరు 28వ తేదీకి ముందు 1653 మంది యుద్ధఖయిదీలనీ, పౌర నిర్బంధితులనీ పాకిస్థాన్‌కి పంపివేయటమే కాకుండా, ఆ తర్వాత భారత్ నేటి వరకు 84300 మంది యుద్ధ ఖయిదీలను తరలించింది.

ఈ తరలింపు కార్యక్రమం ఈ నెలాఖరుకి పూర్తి కావలసివుంది.

భూ సంస్కరణలకు కొత్త దృష్టి

త్రివేండ్రం, ఏప్రిల్ 22: అసమానతల తగ్గింపు, మన వ్యవసాయిక సందర్భంలోని ఆర్థిక వ్యవస్థలో యింతవరకు స్థానం నిరాకరించబడిన ఉత్పాదక శక్తులను వెలుగులోకి తీసుకురావడం దృష్టిలో పెట్టుకుని భూసంస్కరణల పట్ల కలిగే చైతన్యాన్ని చూడవలసి వు బుందని కేంద్ర ప్రణాళికామంత్రి శ్రీ డి. పి. ధర్ నిన్న చెప్పారు.

రెండు రోజుల పాటు ఆయన యిక్కడి ముఖ్యమంత్రి తోను, యితర మంత్రులతోను రాష్ట్ర ప్రణాళిక ఎండరితోను, అధికారులతోను చర్చలు జరిపారు. ఈ చర్చలు ముగిసిన అనంతరం ఆయన యిక్కడ పత్రికా విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ భూసంస్కరణల వల్ల ప్రయోజనం పొందే వారు వ్యవస్థీకరణపైన పెట్టడాలు అధునికి సాంకేతిక పరిజ్ఞానపు సహాయాన్ని పొందాలని కేంద్ర ప్రభుత్వం గట్టిగా చెప్పడం సముచితంగా వుంటుందని అన్నారు.

భూసంస్కరణల ఫలితంగా తొలిసారిగా లభించిన భూమి వారు పూర్తిగా వినియోగించుకోగలందుకు గాను సాంకేతిక సహాయాన్ని అందించ వలసిన కేరళ ప్రభుత్వం లభించే పరిస్థితులలో కేంద్రం ఏకీభవిస్తున్నదని ఆయన వివరించారు.

భూసంస్కరణల విషయంలోను భూమి లేని కార్మికులకు వేతన సంబంధమైన కొన్ని సదుపాయాలను సాధించడంలోను కేరళ అత్యంత పురోగమించిన రాష్ట్రమని శ్రీ ధర్ పేర్కొన్నారు.

భూసంస్కరణల అమలుకోసం కేంద్రం సహాయపడటానికి రాష్ట్రం చేసిన విజ్ఞప్తిపై ప్రశ్నకు జవాబిస్తూ, స్వరూపం విషయంలో దాదాపు అంగీకరించడం జరిగిందని శ్రీ ధర్ చెప్పారు. కేరళలో ఎలక్ట్రానిక్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్థాపనను కేరళ మంత్రి లక్ష్మి గ్రుపోల నిర్మాణ పరికరాన్ని ఆయన ప్రశంసించారు.

—:o:—

తెంగుళూరు, ఏప్రిల్ 22: పాంజి జమీందారులోని గోవా బీచిని కోటి రూపాయలతో మెరుగుపరచడానికి భారత యాత్రికుల సంస్థ సంకల్పించింది.

శ్రీలంక అంతటా కర్ఫ్యూ

కొలంబో, ఏప్రిల్ 22 : నిన్న శ్రీలంక అంతటా కర్ఫ్యూ అమలులో వుంచిన. దేశంలోని 130 లక్షల మంది ప్రజలు ఇళ్ళలో నుంచి బయటకు రాలేదు.

దేశంలో పెద్ద సంఘటనలేవీ జరిగలేదు. 150 పార్లమెంటరీ నియోజకవర్గాలలోనూ నిన్న నిజమైన ప్రదర్శనలు జరిపారని ప్రధానమైన యునైటెడ్ నేషనల్ పార్టీ నిర్ధారించింది. దాని నిన్న కర్ఫ్యూ మామూలుగా ప్రదర్శనలు జరుగలేదని ఈ పార్టీ నాయకుడు శ్రీ జె. ఆర్. జయవర్ధనే పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

ప్రజాస్వామ్య విరుద్ధమైన శాసనాలను, సైద్ధాంతిక హక్కులు అణచివేతను వ్యతిరేకించగా తమ పార్టీ ఉద్యమాన్ని విరమించబోదని ఆయన అన్నారు.

శ్రీలంకలో ప్రతిఘటనైనా, ప్రతిదాడికి చెందిన సైద్ధాంతికమైనా ప్రభుత్వం నిషేధాలు విధించింది. యు. ఎన్. పి. తలపెట్టిన ప్రదర్శనలను నిషేధించింది. దేశంలో శాంతిభద్రతలను అధ్వానపరచే దృష్టితో పరిస్థితులు ఆందోళన తలెత్తేటట్లని ప్రధాని శ్రీమతి భండారునాయకే మీడియాలో ప్రసంగిస్తూ చెప్పారు.

ప్రభుత్వపు కూల్చివేయడానికి లభ్యమైన నిరోధశక్తులు బలమైనవని, ఇలాంటి విద్రోహ శక్తులవల్ల ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోగలదని ఆమె అన్నారు.

దేశమంతటా సైనిక, పోలీసుదళాలచే భద్రత చర్యలు కట్టుదిట్టం చేయబడినవి. కొలంబో నగరంలో సైనికదళాలు వాహనాలలో గస్తీ తిరుగుతున్నవి.

ప్రతిపక్షాలకు రాజ్ నారాయన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: కాంగ్రెసుపార్టీకి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయంగా వ్యవహరించగల పార్టీ నిర్మాణపు నిమిత్తము, సంతోషం కాదలచు కొన్న 7 పార్టీలలోపాలు చేతిపొలసిండిగా మిగిలిన ప్రతిపక్ష పార్టీలకు ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ రాజనారాయన్ నిన్న విజ్ఞప్తి చేశారు.

తమ వైఖరిని పునః పరిశీలించుకుని, ఈ విశిష్ట సభకంలో వచ్చి చేరవలసిందిగా పంథ్రా కాంగ్రెసు నాయకులకు, జనసంఘం నాయకులకు తాము తిరిగి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నామని విలేకరుల గోష్ఠిలో ఆయన తెలియజేశారు.

డి. ఎం. కె. నాగాలాండ్‌లోని యు. డి. ఎఫ్. యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ వంటి ప్రాంతీయ పార్టీలు, రిపబ్లికన్‌పార్టీ కూడా 7 పార్టీల వరిలకో కలిసి రావాలనుకుంటున్నామని శ్రీ రాజనారాయన్ పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యము, టీహారు పరిస్థితి, రైల్వే కార్మికులు చేస్తామంటున్న సమ్మె మొదలైన సమస్యలూ, అంశాలను అణచివేయు ప్రయత్నిస్తున్నదనీ, దీనిని ప్రతిపక్షం వారు సహించబాలదని శ్రీ రాజనారాయన్ పేర్కొన్నారు.

రు. 1.50 లక్షల ధాన్యం, బియ్యం పట్టివేత

తణుకు, ఏప్రిల్ 22 : మేడపాడు గ్రామంలో ఒకగోదాములో 1000 క్వింటాళ్ళ ధాన్యం, 500 క్వింటాళ్ళ బియ్యం సుమారు లక్ష 50 వేల రూపాయిం విలువయినవాటిని అధికారులు పట్టివేశారు. సదర సొంతదారులు పరుగు అక్రమంగా నిల్వజేసి అనుమతి లేకుండా విక్రయిస్తున్నందుకు అధికారులు ఈ పట్టివేసుకున్నారు.

—:o:—

వృత్తి కళాశాలల్లో లలితకళలకు రిజర్వేషన్‌కై సూచన

విజయవాడ, ఏప్రిల్ 22 : వృత్తి కళాశాలలో ఒకశాతం సీట్లు ఎక్స్ట్రా కరికులర్ కార్యకలాపాలకు కేటాయింపు యువకులకు లలిత కళల పట్ల శ్రద్ధను, ప్రోత్సాహాన్ని కలిగిస్తున్నదని, 1973—74 లో దానిని రద్దు చేయడం చాలా మందికి నిరుత్సాహం కలిగించిందని వచ్చే విద్యాసంవత్సరం నుంచి పునరుద్ధరించాలని శ్రీ నటరాజ కళా మండలివారు అధ్యక్షులు శ్రీ కె. వి. పద్మనాభరావు నాయకత్వాన విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు. మాజీ సైనికుల పిల్లలకు రిజర్వుచేసిన 5 శాతం సీట్లలో కాళీలు వుంటే, వానిని అందరికీ ఇస్తున్నారని, అందులో అయినా తాము కోరిన విన్నపత్రిలో ప్రత్యేకింపు జరగాలని సూచించారు.

—:o:—

144 వ సెక్షన్

కొయ్యలగూడెం, ఏప్రిల్ 21 : కొయ్యలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా అక్కడ 144 వ సెక్షను క్రింద ఈ నెల 19 నుంచి నిషేధాజ్ఞలు అమలులోఉన్నాయి.

వెండి, బంగారం ధరలు

ఏప్రిల్ 22 :

బొంబాయి మార్కెట్		
వెండి రెడీ	రు.	1235—00
బంగారం	రు.	559—00
కలకత్తా మార్కెట్		
వెండి రెడీ	రు	1120—00
హైదరాబాదు మార్కెట్		
వెండి 1 కిలో	రు.	1200—00
" 10 గ్రాములు	రు	12—50

"ద్విగుణీకృత వుత్సాహం!"

ఏడు మాసాల క్రితం ఒక క్యాలెండర్ నటుడికి భాగ్యనగరంలో గుండెపోటు వచ్చింది. బతికి వచ్చినప్పుడు, యిక ఆయనేం నటిస్తాడులే అన్న వాళ్ళు చాలామంది. డాక్టర్లు ఆయన్ను నటించకూడదని నిబంధన విధించినట్టు చెప్పినవాళ్ళు మరికొంతమంది.

ఇటీవల ఆ మహానటుడ్ని ప్రసాద్ స్టుడియోలో ప్రముఖ సాహితీమాగనుత్రిక పేరును గొన్న చిత్రంలో నటించడాన్ని చూశాను. ఆయన ద్విగుణీకృతోత్సాహముతో కనిపించారు. ఆ పాత్రను ఆయనతప్ప మరొకరు నటించ లేరు గాబట్టే, నాలుగుమాసాలు ఆగాము, అన్నారు ఆ చిత్ర నిర్మాత.

ప్రస్తుతం ఆయన అయిదారాలలో పని చేస్తున్నారు. మరొక అయిదు ప్రారంభమయ్యే చిత్రాలు. కొన్ని పాత్రలను ఆయనే పోషించాలి లేకపోతే ఆ పాత్రలు అపాత్రమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.

తెలుగువాడ్ని యుండి, అఖిలభారతం గర్వించదగ్గ నటుడిగావుండే అయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి, పుట్టించిన దేవుడు. మీరేచెప్పండి. ఎస్వీరంగారావు ధరించే పాత్రలను మరొకరు చెయ్యగలరా? ఒకవేళ చేసినా ఆ నిండుదనం వస్తుందా?

దినఫలం

23 + 1974 మంగళవారం
ఈ సం. 1896 వైశాఖమాసం 3

★ మేషం : వృత్తిలో ఆదాయం బాగుంటుంది. వివాద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

★ వృషభం : కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. అధిక వ్యయం జరుగుతుంది.

★ మిథునం : సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ కర్కాటకం : ఆస్తి వ్యవహారాల్లోను గౌరవప్రాబల్యాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

★ సింహం : మారిన విషయాలను తెలుసుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

★ కన్య : ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ఆరోగ్యం బాగుండదు.

★ తుల : వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

★ వృశ్చికం: మీ కార్యక్రమాలకు మార్పులు ఏర్పడతాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి.

★ ధనస్సు : వ్యాపారంలో నూతన కాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

★ మకరం : ఏ వ్యవహారంలోను మొగమాటాలు తగవు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

★ కుంభం : అనుకూలమైన వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

★ మీనం : వృత్తిలో ప్రయోగజనంగల వస్తువులను కల్పుకొంటారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

—మహేష్.

హిందుమహాసముద్రంలో సైనిక స్థావరాలు: న్యాయశాస్త్ర సంఘం విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : హిందు మహాసముద్ర దీవులలో అగ్రరాజ్యాలు సైనిక స్థావరాలను నెలకొల్పటం సమితి ప్రాథమికసూత్రాలకే విరుద్ధమని అంతర్జాతీయ న్యాయశాస్త్ర భారత సంఘం వార్షిక సమావేశం అభిప్రాయపడింది.

హిందూమహాసముద్ర ప్రాంతంలో గల దేశాలకు యీ సైనిక స్థావరాల ఏర్పాటు వలన రాజకీయ స్వాతంత్ర్యానికి దెబ్బతగులుతుందని కూడ యీ సమావేశం తీర్మానించింది. ఈ రెండు రోజుల సమావేశం నిన్న ముగిసింది.

సిరియన్ స్థావరాలపై ఇజ్రేల్ బాంబింగ్

టెల్‌అవీవ్, ఏప్రిల్ 22 : ఇజ్రేల్‌విమానాలు నిన్న మధ్యాహ్నం హెర్మన్‌పర్వత ప్రాంతంలోని సిరియన్ స్థావరాలపై బాంబింగ్‌జరిపినవని సైనిక ప్రతినిధి ఇక్కడ ప్రకటించారు.

అంతకుముందు గోలన్ రంగంలో ఇజ్రేలీ శ్రేణుల మీదుగా ఎగిరిన సిరియన్ విమానం ఇజ్రేలీ విమానాలు కనిపించడంతో వెనుకకు వెళ్ళిపోయిందని ఆయన చెప్పారు.

భారత్ సహకారంపట్ల సిక్కిం చోగ్యాల్ హర్షం

గాంగ్‌టక్, ఏప్రిల్ 22 : ఇటీవలి సంవత్సరాలలో సిక్కిం వార్షికాదాయం బాగా పెరిగినదని, భారత్‌తో సిక్కిం సన్నిహిత సంబంధాలవల్లనే ఇది సాధ్యమయిందని సిక్కిం చోగ్యాల్ నిన్న అన్నారు.

సిక్కిం ఆర్థిక వ్యవస్థ భారత్‌లో ముడిపడివున్నదని, అందువేత ఉభయదేశాల మధ్య సన్నిహిత సహకారం అవసరమైనదని ఆయన అన్నారు.

భారత్—సిక్కింల మధ్య సన్నిహిత సహకారానికి పునాదివేసిన పండితజవహర్ లాల్ నాటి నుంచి కూడా సిక్కిం పట్ల భారత్ ప్రభుత్వం వైఖరిలో మార్పు లేనందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు.

కేంద్ర కార్మిక మంత్రులముఠా తత్వం: నావల్ తాతా విమర్శ

మద్రాసు, ఏప్రిల్ 22 : వివిధ రంగాలలో గల ఉద్యోగులకు ఒకేరకమైన వేతనాల పద్ధతిని నిర్ణయించాలని భారత సంస్థ యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ నావల్ హెచ్. తాతా నేడు విజ్ఞప్తి చేశారు. సమర్థతను, బాధ్యతల నిర్వహణను బహుమతులు యిచ్చే పథకాన్ని గూడా ప్రవేశపెట్టాలని ఆయన ఈ సంఘం 41 వార్షికోత్సవ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

దేశంలో ఖర్చుడున్న పరిస్థితితో సమ్మెలు లాకౌట్‌లు జరగటంవలన విశేషమైన నష్టం కలుగుతున్నదని ఆయన అంటూ ఇదివరకు జరిగిన త్రైపాక్షిక సమావేశంలో జరిగిన నిర్ణయాలను అమలు చేయటానికి కేంద్ర కార్మికశాఖ సిద్ధంగా వున్నట్లు కనిపించటం లేదనీ, అలాగే పారిశ్రామిక సంబంధాలపై సమగ్ర బిల్లు తయారు చేయడంలో ఆసక్తి చూపటంలేదనీ శ్రీ తాతా అన్నారు.

కేంద్రంలో కార్మిక శాఖను చేపట్టిన ప్రతి మంత్రి గూడా తనకు సంబంధించిన కార్మిక సంఘాన్ని పటిష్టం చేసుకొనటానికే ప్రయత్నిస్తున్నట్లు కనబడుతోంది అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

పారిశ్రామిక కార్మికులకంటే హీనస్థితిలో గల ఉద్యోగులు, కార్మికులు దేశంలో కోట్ల కొద్దీ వున్నారు. అయినా ప్రభుత్వంమటుకు పారిశ్రామిక కార్మికుల విషయంలో మాత్రమే శ్రద్ధ వహిస్తున్నది అని గూడా శ్రీ తాతా విచారం వెలిబుచ్చారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : భారత్—స్వీడన్‌ల మధ్య ఆర్థిక సహాయ సహకారాల పరిశీలనకు ఉభయదేశాల ప్రతినిధులు చర్చలు ప్రారంభించారు.

గోధుమ లెవీ సేకరణలో పూర్తి తోడ్పాటు: వ్యాపారుల సమాఖ్య నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : ప్రభుత్వసంస్థలకు లెవీగా యివ్వవలసిన గోధుమను సక్రమంగా యిచ్చేటట్లు చూడవలసిందిగా అఖిల భారత ఆహారధాన్యాల వ్యాపారుల సమాఖ్య మిగులు రాష్ట్రాలలో గల తన విభాగాలకు ఆదేశాలు యిచ్చింది.

దేశంలోఉన్న ప్రస్తుత ఆహార క్లిష్ట స్థితిని అధిగమించేందుకు ప్రభుత్వం చేస్తున్నకృషిలో సహకరించవలసిందిగా సమాఖ్య నిర్వాహకవర్గం చేసిన విజ్ఞప్తిని నిన్న జరిగిన సమాఖ్య అత్యవసర సమావేశం బలపర్చింది.

పిల్లినంతపెద్దుగా గోధుమ సేకరణ జరిపి గోధుమ ధరను సహేతుకమైన స్థాయిలో వుంచేందుకు తమ సమాఖ్య సర్వవిధాలా తోడ్పడగలదని సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. అగర్వాల్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధానాలను రాష్ట్ర ప్రభుత్వాలు తు.చ. తప్పకుండా అమలు జరుపాలని తమ సమాఖ్య కోరుతున్నదని ఆయన తెలిపారు.

మార్కెట్‌లోకి గోధుమ విరివిగా వచ్చే సమయానికి వ్యాపారులకు బ్యాంకుల నుండి పరపతి అభించేటట్లు చేయాలని కూడ శ్రీ అగర్వాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

—:o:—

దౌర్జన్యాలపట్ల ప్రచార యంత్రాంగం నిరసన : మంత్రి విజ్ఞప్తి

కలకత్తా, ఏప్రిల్ 22 : దేశంలో దమనకాండలను, విధ్వంసకచర్యలను పత్రికలు, ప్రచార సాధనాలు తీవ్రంగా విమర్శించాలని కేంద్ర సమాచార మంత్రి శ్రీ గుజ్రాల్ నిన్న కోరారు.

శ్రీ గుజ్రాల్ నేడు యిక్కడికొచ్చిన తరువాత ప్రచారశాఖ అధికారులను, పారిశ్రామిక సంస్థల ప్రజాసంబంధాల అధికారులను, చలనచిత్ర ప్రతినిధులను కలుసుకుని చర్చలు జరిపారు.

సిక్కిం కాంగ్రెస్ ఘన విజయం

గాంగ్‌టక్, ఏప్రిల్ 22 : 32మంది సభ్యులు గల సిక్కిం శాసనసభకు జరిగిన ఎన్నికలలో ఇంతవరకు ఫలితాలు ప్రకటించిన 15 స్థానాలను సిక్కిం కాంగ్రెస్ గెలుచుకొనడంతో, విస్పష్టమైన మెజారిటీని పొందే సూచనలు ప్రస్ఫుటమయినవి.

అయిదు స్థానాలకు పోటీ చేసిన సిక్కిం నేషనల్ పార్టీకి, ఇండిపెండెంట్లకు రాత్రి 10.30 గంటల వరకు ప్రకటించిన ఫలితాలలో ఒక్క స్థానం కూడా లభించలేదు. ఇంకా 12 స్థానాల ఫలితాలు తెలియవలసి ఉన్నది.

సిక్కిం కాంగ్రెసు భూటియా, లెప్చా, నేపాలీ స్థానాలు కూడా గెలుచుకుని సిక్కింలోని అన్ని వర్గాల మద్దతుతనకు లభించని నిరూపించుకున్నది.

సుందరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

58 వ సర్గ

జానక్యా వరుషం వాక్య
మేవముక్తో దశాననః 74
జజ్వాల మహాకోప
చ్ఛితాక్షః ఇవ పావకః

సీతాదేవి మాటలు విన్నాడు. సన్నింతవలచగా, పరుషంగా అంటుందా అని కోపంతో రావణుడు, స్మశానాగ్ని లాగా మండి పడ్డాడు.

నివృత్య నయనే క్రూరే
ముష్టిం ముద్యమ్య దక్షిణమ్ 75
మైథిలీం హంతు మారబ్ధః
స్త్రీ ఖిన్నాహ కృతం తదా

అసలే క్రూరంగా ఉన్న కళ్ళు మరీ క్రూరంగా అంతలేసి అయిపోయాయి. కుడి చేయి మీదికెత్తి పిడికిలి పట్టి సీతాదేవిని చంపడానికి ఉద్యుక్తుడయాడు. చుట్టూ ఉన్న ఆడవాళ్ళు గొల్లు సున్నారు.

స్త్రీణాం మధ్య త్రుముత్పన్న
తస్య భార్యాదురాత్మనః 76
వరామండోదరీ నామ
తయా సప్రతి బోధితః
ఉత్తస్థౌ మధురం వాక్యం
తయా సమదనార్థితః 77

ఆ రాక్షస కాంతలలో ఉన్న మండోదరి అనే పేరుగలది ఆ దుర్మార్గుని భార్య చప్పున ముందుకి వచ్చింది. క్షామవలుడైన రావణుణ్ణి శాంతి పరచి వాడికి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పాడి అభివృద్ధి శాఖ, కర్నూలు డైయిరీ, కర్నూలు

టెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైయిరీ, కర్నూలు మేనేజరుగారిచే రెండవ పాల సేకరణ మార్గము మండి కర్నూలుకు పాలు లారీల ద్వారా రవాణా చేయుటకు ది. 3—5—74 సాయంత్రము 2—00 గం. ల వరకు సీలుచేసిన టెండర్లు కోరడమైనది.

పని వివరములు	లారీ తిరగవలసిన దూరము	డిపాజిట్టు కట్టవలసిన మొత్తం
రెండవ పాల సేకరణ మార్గము మండి అనగా రామచంద్రాపురం (కొత్తూరు నాగలాపురం, ఆమడగుంట్ల, గోరంట్ల, అద్దగిరి, వెల్దుర్తి, బొమ్మిరెడ్డిపల్లి, చిన్న టేకూరు, పెద్ద టేకూరు, మరియు రూపాడు గ్రామముల పాలశీతల కేంద్రములనుండి బర్త్యాకములను కర్నూలు డైయిరికి తీసుకొనివచ్చుటకు తిరిగి ఖాళీ క్యాములను తీసుకొనిపోవుట.	దాదాపు 240కి.మీ తోటుకు రాను పోను దూరము (రెండు ట్రిప్పులు)	రూ. 1000

2. టెండర్లు 3—5—74 సాయంత్రము 3—00 గం. లకు టెండరుదారులు లేక వారి తరపువచ్చిన వారి సమక్షమున తెరువబడును.
3. లారి 7 టన్నుల బరువు మోయగలిగినటువంటిదియు, తగిన విధముగా బాడి విశాలముగా యుండవలయును.
4. టెండరు రేటు ప్రతియొక్క కి. మీటరుకు ఎంతకావలయునో తెలుపవలెను.
5. టెండరు దారులు వెయ్యి రూపాయలు రెవిన్యూ డిపాజిట్టు క్రింద జమకట్టి ఆ నమదరు చలానాను టెండరు ఫారమునకు జతచేసి పంపవలెను.
6. టెండరుదారులు ఆన్డిసరి ఫికెట్టు అదాయపు పన్ను బాకి లేదు అను సర్టిఫికెట్టు టెండరు ఫారమునకు జతచేయవలెను.
7. టెండరులో సూచించిన దూరము కొన్ని పాల సేకరణ కేంద్రములు తెరువబడుటవలన హెచ్చును. కొన్ని పాల సేకరణకేంద్రములు మూసివేయుటవలన తగ్గును.
8. టెండరుదారుని యొక్క నియామకపు తేది నుండి కంట్రాక్టు కాలము ఒక సంవత్సరము మాత్రమే.
9. ఆమోదింపబడిన టెండరుదారు ప్రభుత్వము యిచ్చు మొత్తములో 5% సెక్యూరిటి డిపాజిట్టు కట్టవలెను.

టెండరు ఫారములు మరియు టెండరు కండిషను వివరములు క్రిందచూపబడిన అధికారి గారి కార్యాలయమునుండి 15—4—74 మొదలు ఆఫీసు పనిచేయు వేళలో (అదివారములు యితర ప్రభుత్వ సెలవులో తప్ప) పొందవచ్చును.

డా. వి. రాజగోపాలరాజు
మేనేజరు.
(ప్రభుత్వ డైయిరి, 'ఎ' క్యాంపు, కర్నూలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(ప్రజాపనుల శాఖ రహదారులు — భవనములు)

నూపరింటెండింగు యింజనీరు వారి కార్యాలయము ప్రజాపనులశాఖ రహదారులు భవనములు ఏలూరు సర్కిలు ఏలూరు

టిట్ టెండరు నోటీసు నం. 1/74 తేది 5—4—74

ఈ దిగువ తెలియపర్చబడిన పనులకొరకు సీలువేసిన టెండర్లు యిల్.యస్. కాంట్రాక్టు పద్ధతిలో దిగువ నుదహరించబడిన క్లాసులు క్రింద, (ప్రజాపనులశాఖ రహదారులు—భవనములు) లో నమోదు అయిన కంట్రాక్టర్ల నుండి, నూపరింటెండింగు యింజనీరు, (ప్రజాపనులశాఖ రహదారులు—భవనముల ఏలూరు సర్కిలు, ఏలూరు వారిచే, వారి కార్యాలయమునందు ది. 22—5—74 తేది (భారతకాలమాన ప్రకారము మధ్యాహ్నం గం. 3.30 నిమిషముల వరకు తీసుకొని, అదేరోజు మధ్యాహ్నం గం 3—40 ని.లకు తెరువబడును.

ఇతర శాఖలలో నమోదు అయిన కాంట్రాక్టర్లు, టెండరు షడ్యూల్ కొరకు పెట్టుకొనే దరఖాస్తు లో, వారియొక్క నమోదునమ్మతమును జతపర్చి దాఖలు చేయవలయును.

(ప్రథమ ధరావతు సొమ్ము Earnest Money Deposit లేని టెండర్లు తిరస్కరించబడును.

క్రమసంఖ్య	పని యొక్క పేరు	క్లాసు	టెండరు నంబరు	ప్రథమ ధరావతు సొమ్ము: టెండరు షెడ్యూల్	టెండరు షెడ్యూల్	టెండరు షెడ్యూల్	టెండరు షెడ్యూల్	టెండరు షెడ్యూల్
1	2	3	4	5	6	7	8	
1.	ధర్మకోట—దొడ్డేరు రోడ్డు కి.మీ.10.00 నుండి 20.00 వరకు (ప్రత్యేక మరమ్మతులు చేయుట.	నమోదు అయిన	రూ. 63	రూ. 4700	రూ. 3200	నమోదు అయిన	నమోదు అయిన	
2.	—డిటో—కి.మీ. 20.00 నుండి 24.00 వరకు.	డిటో	63	2300	1500	డిటో	డిటో	
3.	—డిటో—కి. మీ. 24.00 నుండి 28.00 వరకు.	డిటో	63	2300	1500	డిటో	డిటో	
4.	కర్నూలు—గుంటూరు రోడ్డు కి. మీ. 211.60 నుండి 215.00 వరకు (ప్రత్యేక మరమ్మతులు చేయుట.	డిటో	63	3300	2300	డిటో	డిటో	
5.	రేపల్లె — పిట్టలవారిపాలెం రోడ్డు కి. మీ. 8 నుండి, బాపట్ల — వెల్లటూరు రోడ్డు కి. మీ. 35.2 వరకు (ధూళి పూడిమీదుగా గల రోడ్డు కి.మీ. 0.00 నుండి 13.68 వరకు తిరిగి చేయుట.	నమోదు అయిన	105	4500	3000	డిటో	డిటో	
6.	బాపట్ల — నిడుబ్రోలు రోడ్డు కి. మీ. 25 నుండి 29 వరకు (ప్రత్యేక మరమ్మతులు (కుగుదరా పని)	నమోదు అయిన	63	1700	1100	డిటో	డిటో	

టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు సూపరింటెండింగు యింజనీరు, (ప్రజాపనులశాఖ (రహదారుల —భవనములు) ఏలూరు సర్కిలు ఏలూరు వారికి 8—5—74 న తేదీ సాయంత్రం 5 గం.ల వాటికి లేదా ఆలోపుగానాని చేరునట్లు పంపవలయును. పై దరఖాస్తులతో పాటుగా, పై తెలియపర్చబడిన, టెండరు షెడ్యూల్ ఖరీదు (ఎటువంటి పరిస్థితుల లోనూ వాపస్ యివ్వబడదు) "If Other Remittances to the credit of Executive Engineer" వారి బ్యాంకుకు చెల్లించి, అందుకొనుటకు పొందిన చలాను జతపరి పంపవలయును.

టెండరు షెడ్యూల్ ఖరీదుగా Demand Drafts స్వీకరింపబడవు.

టెండరు షెడ్యూళ్ళు ది. 13—5—74 నుంచి ది. 17—5—74 న తేదీ వరకు కార్యాలయపు పనిచేయు దినములలో సాయంత్రం గం. 5—00 వరకు యివ్వబడును.

ముఖ్య గమనిక :— టెండర షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. ఏలూరు సర్కిలు కార్యాలయములో తీసుకొనవలయును.

ఏలూరు
ది. 5—4—74

యస్. యస్. రాజు,
సూపరింటెండింగు యింజనీరు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

అమ్మకము

1969 మోడలు మారుతి—ఫర్గూసన్ ట్రాక్టరు, ట్రైలరు ఇంప్లిమెంట్లతోసహా అమ్మకమునకు సిద్ధముగా కలదు. సంప్రదించు అడ్రసు : రాయుడి సుబ్బారావు, నేమవరం(పోస్టు) (వయా)పెనుగంచిప్రోలు,కృష్ణా

VII అసిస్టెంట్ జడ్జి—సిటి సివిల్ కోర్టు, మద్రాసు

O. S. No. 6553 of 1973

వాది : ఎస్. సుబ్రమణియం.
ప్రతివాది : రామిరెడ్డి.

రు. 6800 మరియు ఖర్చులు రాబట్టుటకు దాఖలైన పై దావా ప్రతివాది కోర్టుకు హాజరగు నిమిత్తం తేది 24—4—74 ఉ. 11 గంటలకు వాయిదా వేయబడియున్నది.

జి. రాజన్,
వాది తరపు కౌన్సిల్

ప్రకటన

మా తాలూకు 3601 నుండి 3700 వరకు నంబర్లుగల రసీదు పుస్తకం ఇంకొన్ని దికార్డులు 18—4—74 న చీరాల నుండి పాదిరి బస్సులో ప్రయాణం చేస్తుండగా మధ్యలో పోయినవి. ఇందులో 3601 రసీదు మాత్రమే ఉపయోగించినాము మిగతా రసీదులు ఎవరు ఉపయోగించినా మాకుదాఖ్యత లేదని ఇందుమూలముగాతెలియచేస్తున్నాము. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు పంపవలసినది.

కొలిపాకుల వెంకట సుబ్బారావు అండ్ కంపెనీ, చీరాల.

ఏలూరు మునిసిపాలిటి

నోటీసు

ఏలూరు,వాటర్ వర్క్సు సందు గ్రేడు II ఫిట్టర్ జెడ్ లపరేటర్ల పుద్యోగములకు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్, ఏలూరు మునిసిపాలిటి వారిచే 30.4.74 న, ఆ లోగా అందునట్లు, దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) ఖాళీల సంఖ్య: మూడు (ఒక స్పేర్ పార్ట్, ఒక మెకానికల్)

(2) జీతం స్కేలు: 80—4—100—6—160.

(3) అర్హతలు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారముతో, వాటర్‌వర్క్సు పైప్‌లైన్ ఫిట్టర్‌గా జారీచేయబడినదానికి సెర్టిఫికెట్.

(4) ప్రత్యక్ష అనుభవము: మెకానికల్ ఫిట్టర్‌గా పని చేసిన ప్రత్యక్ష అనుభవము.

వయసు:— కనీస పరిమితి 18 సం. లు గరిష్ట పరిమితి 30 సం. లు (ఉద్యోగములో నియమింపబడు నాటికి)

(సం) కె. వి. సుబ్రహ్మణ్యం,
కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్

గుంటూరు డివిజనల్ సబ్ కోర్టులో

O P 48/74

కూరపాటి రామారావ్ మైనర్ కుమారులు, వెంకటనరసింహారావ్, వెంకట శ్రీరాములు ఎస్టేట్‌ల విషయములో

కూరపాటి కౌసల్య . . పిటిషనర్
V S
కూరపాటి రామారావ్. . . రెస్పాండెంట్

పై మైనర్ల యొక్క షెడ్యూలు ఆస్తిని అమ్ముటకు కోర్టువారి అనుమతిని కోరుతూ దాఖలు చేసుకొన్న పిటిషన్ వాయిదా 26.4.74 తేదీన వున్నందున ఎవరికైనా ఆక్షేపణ వున్న కోర్టువారికి తెలియపర్చుకొనవచ్చును..

షెడ్యూలు:— గుంటూరు తాలూకా నెమలికల్లు గ్రామములో డి. నెం. 210 211/1, 211/2, 219 లలో ఎ.5.48 సెం. మింజామలే ఎ.2.74 సెం. పూరాప్లాటు.

బొప్పూడి వెంకట లక్ష్మీకాంతారావ్
పిటిషనర్ యొక్క అడ్వకేట్.

జగ్గయ్యపేట గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

Roc. No-277/74-A2 dt.19-4-74

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట గ్రామ పంచాయితీకి 1974—75 సం. నకు ఈ దిగువ తెల్పిన అయిటములు సప్లయి చేయుటకు సీలు చేయబడిన టెండర్లు ది. 4—5—74వ తేదీ శనివారం సాయంత్రం 4.00 గంటల వరకు ఈ దిగువ సంతకము చేసిన వారిచే తీసికొనబడి, అదే రోజు సా. 4.30 గంటలకు హాజరుకాబడు టెండరుదార్ల సమక్షమున సీళ్లు తెరువబడును. ప్రతి అయిటమునకు నిదురుగా చూపిన ధరావతు చెల్లించి, టెండరు పెట్టవలెను. ధరావతు చెల్లించని టెండర్లు స్వీకరింపబడవు. టెండరు షరతులు మరియు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

వ.నెం. సప్లయి వివరము:—
1. స్టేషనరీ సామాన్లు. ధరావతు రు. 100—00
2. పబ్లిక్ హెల్తు సిబ్బందికి దుస్తులు. ధరావతు. రు. 150.00
3. పబ్లిక్ హెల్తు సిబ్బందికి ఆయిల్ క్రోం పాదరక్షలు ధరావతు. రు. 30—00
4. వాటర్ సప్లయి సామాన్లు ధరావతు. రు. 100—00.
5. పబ్లిక్ హెల్తు సామాన్లు ధరావతు రు. 100—00
6. కిరోసిన్ విధి లైటింగ్‌సామాన్లు ధరావతు. రు. 50—00
7. ఇండ్లకు డోర్ నెంబరు స్లేట్లు ధరావతు రు. 50—00.

(సం.) కె. జి. జి. ప్రసాద్,
స్పెషల్ ఆఫీసర్

ఒకే భవనంతో 4 సినిమా హాలులు

"సత్యం", "సుందరం" హాలులకు నేడే ప్రారంభోత్సవం

మదరాసు, ఏప్రిల్ 21: "శ్రీ సత్యం శివం సుందరం" అనే పేరున తాజండ్ లైట్స్ ప్రాంతంలో ఒకే భవనంలో రు. 70 లక్షల ఖర్చుతో నాలుగు సినిమాహాలుల నిర్మాణం అత్యాధునిక పద్ధతులు, మరియు సౌకర్యాలతో కొనసాగుతోంది. వీటిలో ప్రధాన ఆడిటోరియం, మరో మినీ థియేటర్‌లు "సత్యం", "సుందరం" అప్పుడే ప్రదర్శనలకు సిద్ధం చేయబడ్డాయి. నేటి సాయంత్రం వాటి ప్రారంభోత్సవం జరుగనున్నది.

నిన్న సాయంకాలం వీటి నిర్మాణ విశేషాలను గురించి వీటి ప్రధాన శిల్పి (ఆర్కిటెక్ట్) శ్రీ కె. ఎస్. శ్రీనివాస్ పత్రికా విలేకరులకు వివరించి చెప్పారు. శీతలీకరణ సౌకర్యాలతో అత్యధునాతనంగా వీటిని నిర్మించడం జరిగింది. ప్రధాన ఆడిటోరియంలో 1255 నుంచి ప్రేక్షకులు కూర్చునేందుకు వసతులు ఏర్పాటైనాయి. స్టేజీలో బహురంగుల మ్యూజికల్ ఫౌంటెన్, ప్రక్కన, సీలింగ్ లోను స్పీకర్లు చక్కగా ఏర్పాటైనాయి. ఈ భవనం ఆవరణ సుందర "జపానీస్ గార్డెన్" ఒకటి వది, వన్నెండు రోజులలో ఏర్పాటు కానున్నది. ఇది ప్రేక్షకులను మరింతగా ఆకర్షించగలదనడం నిస్సందేహం. కార్లు, టాక్సీలు నిలుపడానికి తగు వసతులు, అని రావడానికి, పోవడానికి వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయడం జరిగింది. (పతిఫ్లోర్‌లో చక్కని 'కాఫీ, స్నాక్ బార్'లు ఏర్పాటయినాయి.

సినిమా నూడవచ్చే ప్రేక్షకులకు ఈ ఏర్పాట్లన్నీ అనందాన్ని కలిగించడమేగాక, అక్కడున్నంతసేపూ తమ జీవిత సమస్యలను మరపింప చేయుగల వాతావరణంలో సందేహం లేదు.

ప్రారంభంలో శ్రీ జె. సి. ఎస్. ధర్మారావు సభికులకు ఆహ్వానం పలికారు. శ్రీ సి. ఎస్. శాస్త్రి ఈ సినిమాహాళ్ల యజమానులైన వెంకటగిరి రాజావారి కళాభిమానిని కొనియాడారు. వెంకటగిరి కుమార్‌రాజా పండితనమర్పణ చేశారు. నమక్ హరాయ్ అనే సినిమా ప్రదర్శించారు.

రాష్ట్ర స్వయం ప్రతిపత్తికి పోరాటం: కృషి: కరుణానిధి ప్రకటన

ప్రజలను సంసిద్ధంచేసే

తిరుచునాపల్లి, ఏప్రిల్ 22 : రాష్ట్ర స్వయంప్రతిపత్తికి సంబంధించిన బిల్లును ఇప్పుడు ఆమోదించటం జరిగిందనుక ఇక తరువాత తాము చేయవలసింది యీ సమస్యపై పోరాటానికి ప్రజాసముదాయాన్ని సంసిద్ధం అయేట్టు చేయుటమే అని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఇతరముఖ్యమంత్రులు కూడా యీ సమస్యని చేపట్టవలసిన సమయం వచ్చింది అని ఆయనఅన్నారు. తమిళనాడుకి సంబంధించినంతవరకు, 1969 ప్రాంతాల్లోనే అప్పటి డి. ఎమ్. కె. నాయకుడు శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ ఇంకా ఆయన సహచరులు కూడా, యీ స్వయం ప్రతిపత్తికోసమే బలపరిచారు అని ఆయన అన్నారు.

చట్టబద్ధంగా దత్తంచేసే స్వయం ప్రతిపత్తికి, కేవలం హెచ్చు అధికారాలకి తేడా వుందనీ, కేవలం హెచ్చు అధికారాలు భస్తే వాటిని ఎప్పుడయినా ఉపసంహరించే ప్రమాదం వుందనీ అన్నారు.

రాష్ట్ర స్వయం ప్రతిపత్తిలో, స్థానిక సంస్థలకు హెచ్చు అధికారాలు అనేది కూడా యిమిడివుంది అని, ఆ తర్వాత మందినిటి సప్లయి పథకం శంకుస్థాపనోత్సవ సభలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

శ్రీరంగం మునిసిపాలిటీ శత వార్షికోత్సవంలో పాల్గొన్న సందర్భంలో శ్రీ కరుణానిధి మాట్లాడుతూ, స్థానిక సంస్థలకి హెచ్చు అధికారాలు కల్పించే విషయం పరిశీలించండుతున్నది అని అన్నారు.

రాష్ట్రంలో బియ్యంధర బాగా అధికం కావడం గురించి అడగ్గా, ముతకధాన్యాలు అంతర్‌రాష్ట్ర రవాణాపై నిర్బంధాలని రాష్ట్రంతో సంప్రతించకుండానే కేంద్రం తొలగించివేసిందనీ, దానివలన ముతకధాన్యాలు ఉపయోగించేవారుకూడా బియ్యం తినటం మొదలెట్టారనీ, తత్ఫలితంగా బియ్యంధర బాగా పెరిగిందనీ అన్నారు.

ప్రభుత్వ విధానాలని అధికారులు పాటించటం లేదని మంత్రి శ్రీమతి సత్యవాణి ముత్తు చేసిన ఫిర్యాదులను గురించి అని పరిశీలించబడుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఇక అదనంగా నిబ్బన్నక్కి కోత విధించబడదని చెప్పారు.

—:o:—

మహారాష్ట్ర అసెంబ్లీకి ఉపఎన్నికల్లో ప్రశాంతంగా పోలింగ్

పూనా, ఏప్రిల్ 22 : పూనాజిల్లాలోని జున్నార్, సోలాపూర్ జిల్లాలోని కర్మాల నియోజకవర్గాల నుంచి మహారాష్ట్రశాసన సభకు రెండు ఉప ఎన్నికలలో పోలింగ్ నిన్న ప్రశాంతంగా ముగిసింది.

జున్నార్ నియోజకవర్గంలో 45 శాతం మంది, కర్మల నియోజకవర్గంలో 40 నుంచి 45 శాతం మంది వోటుచేసినట్టు అధికారికంగా తెలిసింది.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శ్రీకృష్ణ్ణల్. టాంచె మృతి వల్ల జున్నార్ స్థానానికి ఏర్పడిన ఖాళీలో ఆయనభార్య శ్రీమతి లలాటి ఎస్. టాంచె కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. జనసంఘ అభ్యర్థి శ్రీ అనంత విఠల్‌విద్వాంస్ ఆమెకు ప్రత్యర్థి.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీసోనావనె మృతి వల్ల కర్మల స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో ముక్కోణపు పోటీ జరుగుతోంది. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సుశీలకుమార్ షిండెతో ఇద్దరు ఇండిపెండెంట్లు పోటీ చేస్తున్నారు.

—:o:—

అఖిల భారత తెలుగు రచయితల సదస్సు

హైదరాబాద్, ఏప్రిల్ 22 : అఖిలభారత తెలుగు రచయితల సదస్సు జెంగుళూరులో జూన్ 21, 22, 23 తేదీలలో జరుగుతుందని ప్రకటించారు.

జంట నగరాలలో జూద గృహాలపైదాడులు'అరెస్టులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22 : జంటనగరాలలో జూద గృహాలు గంజాయి శాలలవంటి దురలవాట్లు కేంద్రాలను రూపుమాపటానికి పోలీసు సిబ్బంది గత పక్షం రోజులుగా అనేక దాడులు జరిపి కఠిన చర్యలు తీసుకున్నారు. అయితే పోలీసు సిబ్బంది శాంతిభద్రతల రక్షణకు యిటీవల ఎక్కువ సమయం వినియోగించవలసి రావటంతో యీ గృహాలు మరికొన్ని వెలిశాయి.

గౌలిగూడ వంటి ప్రాంతాలలో పోలీసుల కృషి ప్రభావం బాగా కనిపిస్తున్నది. అక్కడ జూద శాలలు గాని గంజాయి గృహాలు కాని కనిపించటంలేదు.

గత పక్షం రోజుల్లో జూద గృహాలపై జరిగిన దాడులలో పోలీసులు 43 మందిని అరెస్ట్ చేసి వెయ్యి రూపాయలకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. నేరస్తులపై కేసులు పెట్టారు.

గౌలీగూడాలో విశృంఖలంగా ఉన్న ఆంధ్ర క్లబ్, బామన్ క్లబ్‌లు, బషీర్‌బాగ్‌లోని వోరియంటల్ క్లబ్, హిమయత్‌నగర్‌లోని జయంతి క్లబ్ ఆసియన్ రిక్రియేషన్ క్లబ్ తదితర క్లబ్‌లపై పోలీసులు దాడి జరిపి 209 మందిని అరెస్ట్ చేసి 9200 రూపాయలు [illegible] చేశారు.

హైదరాబాద్ తూర్పు తాలూకా ఆహారధాన్యాల పరిస్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22: హైదరాబాద్ తూర్పు తాలూకాకు కూడా జంటనగరాలలో అనులలో ఉన్న రేషనింగ్ విస్తరింపచేయాలని, హయత్‌నగర్ సమితి సభ్యుడు హైదరాబాద్ జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. పున్నయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ తూర్పు తాలూకాలో ఆహారధాన్యాల సరఫరా ఏర్పాటులు సమగ్రంగా లేవని ప్రభుత్వము తక్షణ చర్యలు గైకొనకపోతే సుమారు రెండు లక్షల మంది జనాభా దుర్భర స్థితికి గురికావలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం గల 39 చౌక ధర దుకాణాలకు అతి స్వల్పంగా బియ్యం, గోధుమ, చక్కెర సరఫరా చేస్తున్నారని అవి ఎంతమాత్రం చాలవని, ఆయన తెలిపారు. సిమెంటు కోటా తగ్గించడం వల్ల గృహనిర్మాణం పనులు స్తంభించిపోయాయని అన్నారు. మంచినీటి ఎద్దడి నివారణకు విరివిగా బావులు త్రవ్వడానికి రిగ్గులు సరఫరా చేయాలని ప్రస్తుతం గల రిగ్గులకు మరమ్మతులు చేయాలని శ్రీ పున్నయ్య విజ్ఞప్తి చేశారు.

—:o:—

విద్యున్మండలి ఉద్యోగ సంఘ అధ్యక్షుని నిరవధిక నిరాహారదీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22 : తమ కోర్కెల సాధనకై రాష్ట్ర విద్యున్మండలి నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. బషీరుద్దీన్ యీ నెల 16వ తేదీన మొదలు పెట్టిన నిరవధిక నిరాహారదీక్ష ఇవేళ 6వ రోజులో ప్రవేశించింది.

శ్రీ బషీరుద్దీన్ పరిస్థితి బాగాలేదని అయనను పరీక్షించిన వైద్యుడు తెలిపారనీ, ఉద్యోగుల కోర్కెలని తక్షణం విద్యున్మండలి పరిష్కరించాలనీ, లేని పక్షంలో సాధారణ సమ్మె జరపటం తప్ప వేరే గత్యంతరం లేదనీ, ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ మహమ్మద్‌హషీమ్ ఇవేళ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

హౌసీఫుల్ కలక్షన్లతో నడుస్తూంది!

ప్రతి రోజూ 3 ఆటలు
సెంటిమీటర్ పంచలన సెక్స్ క్వీన్ 'జీనత్ అమన్' నటించిన

హాస్టల్ వసతి కావలెను

నగరంలో 150/200 కాలేజి విద్యార్థులకు నీటి సరఫరా, బాత్‌రూం, లెట్రీన్, వంటగది, భోజనపాలు వగైరా సౌకర్యములు గల హాస్టల్ వసతి కావలెను.

అద్దె నెలకు రు. 2000—రు. 3000.

సంప్రదించవలసిన

డిస్ట్రిక్టు వెల్‌ఫేర్ ఆఫీసరు,
పుష్పాను— 600001. (ఫోన్—20163



వైద్యనిపుణుల రాక!

చర్మ వ్యాధులు, ఆస్మా, నరములు బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధ వైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్. ఎం. పి.) (ఇంటి) (ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్ల మచ్చలు, మేహమచ్చలు, జవాపేహం, ఆస్మా, దగ్గు, రొమ్ముపడిశం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవితమునందు విరక్తి వారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకోండి.

సంప్రదించు వేళలు : ఉ. 8 నుండి 12, సా: 2 నుండి 4 వరకు
సంప్రదించుటకు ఫీజు రు. 3—00.

ప్రతి నెల			బసచేసే ప్రదేశము
23	విజయవాడ	—	హోటల్ రాన్ టేప్, సామారంగం చౌక్,
24	గుంటూరు	—	ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
26	ఒంగోలు	—	హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్.
27	నెల్లూరు	—	శ్రీ కోమలలాక్ష్మి, జి. జి. పేటి.
28	తిరుపతి	—	హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్‌దగ్గర

KARTHIKEYA VAIDYASALAI,
PALANI - 624601 (Tamil Nadu)



ప్రశస్తంగా పనిచేయటానికి ప్రథమ స్థానం పొందినది ఎన్నుకొండి

టెక్స్‌మో



TEXMO

మోటార్ పంపుసెట్లు
మోనోబ్లాక్ సెట్లు

టెక్స్‌మో ఇండస్ట్రీస్
జ్ఞానాంబికా మిల్స్ పోస్టు, కోయంబత్తూరు 641029
బ్రాంచీలు: 4—3—129, హిల్స్‌పీక్, సికింద్రాబాద్—500003
పార్కు రోడ్, విజయవాడ—520001.

శుభవార్త!

"మదరాసు నగరానికి మణిభూషణాలు"

సత్యం ✿ సుందరం

70 M.M. A/C — 35 M.M. A/C

ఆధునిక చలన చిత్రశాలల రూపకల్పన

20వ శతాబ్దమందు శిల్పకళ వృత్తి యొక్క అవకాశం మరియు స్వభావం పూర్తిగా మార్పు చెందినది. ఈ వృత్తిలోని మార్పుగాని, ప్రజలు గాని యీ మార్పు యొక్క స్వభావాన్ని, మరియు ప్రాముఖ్యతను పూర్తిగా అవగాహన చేసుకోలేదు. గత శతాబ్దములో శిల్పకళను ధనికులు మరియు పలుకుబడి గల వ్యక్తులు తమ వ్యక్తిగత అవసరములకు మాత్రమే వినియోగించుచుండిరి. అయితే గల సాంఘిక వ్యవస్థ యిప్పటి కాలపు ప్రజాస్వామ్య భావనలకు దారి తీసింది.

కె. ఎన్. శ్రీనివాసన్
(ఆర్కిటెక్ట్)

ముఖ్యమైన యిప్పుడు ప్రజా బాహుళ్యము మరియు వ్యక్తిగత సాంకేతికాభివృద్ధి కాలంలో నివసిస్తున్నాము. సామాన్య మనిషి, మరియు వాని యొక్క సంకల్పములకు మధ్య ఒక సంబంధం కలిగించుట శిల్పి యొక్క ధర్మమైయున్నది. అదియే తన స్వంత ప్రదేశములో పొందలేని అవకాశాలను నేర్పు మరియు సూక్ష్మ దృష్టిగల శిల్పి తన భావకల్పన చేత బహిరంగ ప్రదేశములో అట్టి సౌకర్యములు కలుగచేయును.

"సూపర్ థియేటర్" వంటి పబ్లిక్

కె. ఎన్ శ్రీనివాసన్
B.Sc., B.E. MIE, FIV, AID (USA) AIID
ఆర్కిటెక్ట్ & ఇంటీరియర్ డిజైనర్.

భవనముల లక్ష్యము లేక ఉద్దేశము పరిసరాలనే నిర్ణయించవచ్చును. ఒక ప్రేక్షకుడు మరియు లోపలి అలంకరణలు గల ఒక అందమైన భవనములో ప్రవేశించినప్పుడు, అతనిలో సృష్టించబడిన పరిసరాలు అతనికి ఆనందాన్ని గలిగించి, మనోవ్యాకులములను మరచిస్తుంది. శ్రీ సత్యం & సుందరం మూవీ థియేటర్లు యిట్టి వాతావరణం కల్పించుటకు మనఃపూర్వకమైన ప్రయత్నం చేయబడింది.

ఇందుకు అవసరమైన ఖాళీ జాగా, సైట్ లక్షణములు, అకాస్టిక్స్, ప్రొజెక్షన్ ఆంగిల్, సీటింగ్ సౌకర్యాలు, వాతావరణ అదుపు గుర్తించుకొని, ఉత్తమ పద్ధతిలో ఆడిటోరియం నిర్మించుట యందు నా డిజైను సాధారణమైనదని చెప్పుటలో అతిశయోక్తి లేదు.

ఆడిటోరియం ప్రవేశించగానే, చుట్టూ స్నాక్‌బార్ మరియు అందమైన జపానీస్ శైలిగల గొప్ప సోయర్ చూచి ఆశ్చర్యపడుతాము. తోట ద్వారా వెళ్ళి బాల్కనీ ఫ్లోర్ పై అచ్చట నుండి ఫోయర్ మరియు తోటను చూడగలరు.

ముఖ్య ఆడిటోరియం అందరి ఆకర్షణీయమైన రంగులు, అతి మెత్తని ఫోం కార్పెట్లు మీరు ఫీలు చూడబూనికి ఉత్సాహపరిచునది. అన్నితరగతుల ప్రేక్షకులకు వారి తరతమ భేదములు లేకుండా అవసరాలన్ని యీ థియేటరులో లభింపగలదు. నాటకములు కు డ ప్రదర్శించుటకు అనువుగా స్టేజి నిర్మింపబడినది. సంగీతము యొక్క ప్రశాంతత పక్కలందు మరియు పైకప్పునందు గల స్పీకర్లతో స్టేజి యందు గల మల్టీకలర్ మ్యూజికల్ ఫౌంటెన్ ద్వారా అభివృద్ధి చేయబడుచున్నది.

మెయిన్ ఆడిటోరియం యొక్క సీటింగ్ 8820 చదరపు అడుగులు. బాల్కనీతో చేరి యుండు 1255 మందికి వసతి గలదు. మనిషికి 299 ఘ.అ. ఖాళీ జాగా లభింపగలదు. గ్రౌండ్‌ఫ్లోర్ యొక్క మొత్త విస్తీర్ణం 33,000. అందలి మెయిన్ ఆడిటోరియం, 376 సీట్ల కపాసిటీ గల మిని థియేటరు, మెయిన్ ఫోయర్, సైడ్ వరండ మెట్లు, జపానీస్ తోట, లోపు, చాల భాగం నిజయవంతమైనవి. గలవు. రెండవ అంతస్తులో, 613 సీట్ల కపాసిటీ గల రెండవ మిని థియేటరు గలదు. మరియు ప్రేక్షకుల సౌకర్యం కొరకు 8 ప్యాసింజరు లిఫ్టులు రెండు గలవు. థియేటరు నిర్మించు ఉద్దేశము కూడా గలదు. చక్కని స్పెసిఫికేషనులతో యిలర్ల్ల కృతకృత్యం కాజాలదు. డిజైను చేయబడి, ప్రేక్షకులందరికీ అనేక భాగాలలో నిర్మింపబడినవి. ఎలెక్ట్రికల్ ఎనర్జీ ఉత్తమంగా నిర్వహింపబడుచున్నవి. ఇవన్నీ ఉత్తమంగా నిర్వహింపబడుచున్నవి. స్థలమునకు తగిన ఫిట్టింగులు ఎన్నుకోబడినవి. ప్లాను మరియు డిజైను ప్రకారం యీ ప్రొజెక్షనులు నిర్వహించుటలో మాతో సహకరించిన వారు శ్రీ రాజారాంగారు విద్యుత్ సమస్య అతిజాగ్రత్తగా నేర్పుతో పూరి చేయబడినది. ఈ నిర్మాణమును పూర్తిచేయుటకు యితర సివిల్ ఇంజినీర్లు కూడ మాతో సహకరించినారు. కార్పు మరియు యితర బండ్ల అవసరాన్ని నిశాలమైన స్థలం నిర్మాణం చేసి యుండుట యీ ప్రొజెక్టు యొక్క మంచి ఆకర్షణీయమైన అంశము. ఈరు.వి.కా. రోడ్డు మరియు వైట్స్ రోడ్‌మండి ప్రవేశించుటకు లేక వెళ్ళుటకు ప్రత్యేక పార్కింగ్ వసతి గలదు. ప్రొజెక్ట్ అభింపగ సామగ్రిలో, అధునాతనమైన ఆకర్షణ సర్వసాధారణమైన డిజైన్ ద్వారా సాధించుటకున్ను లోపలి అలంకరణ చక్కగా, ఆహ్లాదకరంగా వుండేందుకున్ను దిట్టమైన పనితనమును, చూపుటలోను, చాల భాగం నిజయవంతమైనది.

ప్రొజెక్టు నిజయవంతం కావడం పనులన్ని ఉత్తమంగా నిర్వహింపబడినవి. స్థలమునకు తగిన ఫిట్టింగులు ఎన్నుకోబడినవి. ప్లాను మరియు డిజైను ప్రకారం యీ ప్రొజెక్షనులు నిర్వహించటంలో మాతో సహకరించిన వారు శ్రీ రాజారాంగారు విద్యుత్ సమస్య అతిజాగ్రత్తగా నేర్పుతో పూరి చేయబడినది. ఈ నిర్మాణమును పూర్తిచేయుటకు యితర సివిల్ ఇంజినీర్లు కూడ మాతో సహకరించినారు.

ఇండియా, జనస్థితి తీసికొంటే, మనకు గల సినిమా థియేటర్ల సంఖ్య మిక్కిలి పరిమితము. అంతే కాకుండా యివి అంతర్జాతీయ పరిమాణములకు ఎంతో తీసికట్టుగా కూడా వుంటున్నాయి. సోషలిస్టు దేశమైన రష్యాలో గల సుమారు 25 కోట్ల జనసంఖ్యకు 1, 30, 000 సినిమా థియేటర్లు కలవు. అది దాదాపు 1920 మంది ప్రజలకు ఒక థియేటరు వంతున లెఖకు వస్తూంది. కాని ఇండియాలో 55 కోట్లకు పైబడిన జనసంఖ్యకు 7800 సినిమా థియేటర్లు గలవు. అది 70500 ప్రజలకు సరాసరిఒక్క థియేటరు వంతున అందినా కట్టవచ్చు. ఈ పోల్చవచ్చే వ్యత్యాసం ఇండియాలో ముఖ్యంగా చిత్ర నిర్మాణంలో ప్రథమస్థానం అందుకొనే లూ దేశంలో, కనబడడం చిత్ర నిర్మాణానికి పరిమితులు చేస్తుంది. ఈ విషయంలో ఆలోచిస్తే అంతో అదృష్టవంతమైనది. అక్కడ సమదేశంలో యేర్పాటు మరియు కూడా లేనన్ని థియేటర్లు అంటే దాదాపు 1300 సినిమా థియేటర్లు వుండం, దాదాపు 32500 ప్రజలకు ఒక థియేటరు వంతున జాతీయ నగరాల్లో కంటే యింతో పెరుగిన దామాషాలో వుంటూ అధిక థియేటర్లలో అగస్టుసు పొందియున్నది. కాబట్టి మంచి సినిమా థియేటర్లు వుండవలసిన అవసరత, యింత అవసరమే కాకుండా, యిన్నో ఆరోగ్యాలున్నా కూడా వాని నున్నింటిని అధిక మిమాశర నేగంతో ముందుకు సాగిపోతున్న సినిమా పరిశ్రమ అత్యంత ప్రధానమైనదంగా తయారైంది. అంతే కాకుండా పట్టణాలు పెద్ద నగరమైన ముద్రాసులాంటి ప్రదేశంలో దాదాపు 25 లక్షల ప్రజలకు 65 థియేటర్లు మాత్రమే గలవు. యీ మహా నగరాన్ని డల్లిలు లండిలోగల ప్లాటర బాడ్, మరియు బెంగుళూరువంటి యితర పట్టణ ప్రధాన నగరములతో పోల్చినయెడల యిచ్చటగల 65 థియేటర్లు ప్రజా అవసరములను తీర్చుటకు మిక్కిలి తక్కువ స్థాయిలోనే వున్నవనే చెప్పవలసి వుంది. ఈ అవసరమును తీర్చేందుకే యీ మల్టీ—మూవీ కాంప్లెక్సు రూపొందించ బడినది.

సినిమా థియేటర్లు కొంతమంది ప్రజలకు రిక్రియేషన్ కేంద్రాలు. ఎక్కి కొందరికి, పెద్ద తిమిరాలు స్థలములు, ఇంకా కొందరికి కొంతమందికి యిది వినోద కాలక్షేపమునకు విద్యా వ్యాసంగమునకు తగిన ప్రాంతములు. అచ్చటనే ధనికులు, విద్యా వేత్తలు, ప్రజా సమూహములో సామాన్య ప్రజలతో కలసి తిరిగే స్థలము. ఇది వివిధ అభిరుచులు గల వివిధ రంగములలో గల వ్యక్తులయొక్క కోరికలు యిష్టాయిష్టములు, అన్ని వర్గముల వారి అవసరములు, సంఘములోని విభిన్న మార్పులు సమూలు, సంతృప్తి పరచవలసి వుంటూన్నది. ఈ వివిధోద్దేశ్యములను సంతృప్తి పర్చుటకు, యీ థియేటరు యజమానులు, ఆర్కిటెక్ట్ శ్రీ కె. ఎన్. శ్రీనివాసన్ గారియొక్క మరియు భవన నిర్మాత శ్రీ ఎం. ఎస్. రాజారామన్ గార్లు నైపుణ్యాన్నంతా వినియోగించుకొని దీనిని యెంతో శ్రద్ధా సక్తులతో రూపొందించుటకు స్థిర సంకల్పంతో కృషిచేసి యున్నారు.

ఈ ప్రొజెక్టు కాంప్లెక్స్ ద్వారా రూపొందింపబడిన థియేటరు అన్నియు, ఏర్‌కండిషన్ చేయబడి, అన్ని తరగతులకు వుష్‌బ్యాక్ కుషన్ సీట్లు, అమర్చబడినవి. ఈ కాంప్లెక్స్ లోగల థియేటర్లు ప్రజల ఆనందంతో కాలం గడుపుటకు ఇందు చూపబడు చిత్రములు సంతృప్తికరంగా చూచి సంతోషించుటకు వీలుగా చక్కని దృశ్యములను యిచ్చుటకు ప్రఖ్యాత వెస్ట్రన్స్ ప్రొజెక్టరు చక్కని శబ్దమునిచ్చుటకు వీలుగా మంచి శ్రవణ విధానములను యిచ్చుట యేర్పాటు చేయబడ యున్నవి. ఇంతే కాకుండా యిందుకు తోడుగా అభిమానంతో వచ్చే ప్రేక్షకుల రాక ఆహ్లాద కరంగా, చిరస్థాయిగా వుండేందుకు వీలుగా యిచ్చట విశాలమైన విశ్రాంతి ప్రదేశములు —ఆడిటోరియం వెలుపల సుఖంగా కూర్చుని కాలం గడుపుటకు సోఫాలతో యేర్పాటైయున్నది. అచ్చటనే బెంగుళూరుకు చెందిన ప్రఖ్యాత కేటరరు ఆధునిక పద్ధతులతో స్నాక్‌బార్, మృదు మధుర పానీయములతో నడుపుటకు వీలుగాయేర్పాటు చేయ బడినది. ఈ ప్రాంతమునకు ప్రకృతి శోభ కూర్చుటకుజపాన్ వారి విధానములో ఒక అందమైన తోట, అనేక రకములైన పూలు, తీగలు, మొక్కలతో యేర్పాటు చేయబడినది. ఇది కాకుండా కార్లు మరియు యితర వాహనములు నిల్చుటకు వీలుగా విశాలమైన పార్కింగు స్థలము—ప్రత్యేకమైన ప్రవేశము మరియు నిర్గమన మార్గములతో ప్రధానమైన రెండు మార్గముల మీదికి అనగా ఒకటి తిరువికారోడ్ మీదికి, మరొకటి వైట్స్ రోడ్ వైపునకు యేర్పాటు చేయబడినది.

స్థల నిర్ణయంలో కూడా లూ మల్టీ—మూవీ కాంప్లెక్స్‌ను కొక్క అద్భుతమైన అనుకూలము గలదు. తేజెంట్ రైట్స్ ప్రాంతములో తిరువికారోడ్‌మీద యీ థియేటరు—మవుంట్ రోడ్‌నకు ఎక్కగా నగరములోని అన్ని ప్రాంతములకు అందుబాటులోనున్న కూడలి యందు నెలకొల్పబడినది.

ఒకే ఆవరణములో ఒకటుకు పేయొక్కుపై థియేటర్లు వసతి కలిగి వుంటూ వేరువేరు భాషలలో సినోదము పొందగోరే విద్యార్థులకు

పి. చిట్టిబాబు
ఈ మిశ్రమ థియేటర్ మేనేజర్.

పరులకు వివిధ రకములైన వినోదావకాశము కలిగిస్తుంది. సత్యం 70 ఎం. ఎం. థియేటరు ఇందు 1255 సీట్లు గలవు. ఇది నగరములోని థియేటర్లన్నింటి కంటే పెద్దది. ఇందు అందమైన బాల్కనీలుగలదు. అచ్చట హిందీ, తమిళ, ఆంగ్లీష్ చిత్రములు ప్రదర్శింప బడును. సుందరం చిన్నథియేటర్, ఇచ్చట 376 సీట్లు మాత్రమేగలవు. ఇందు తెలుగు మరియు యితర భాషా చిత్రములు ప్రదర్శింపబడును. సౌకర్యాలు చిర కాలంగా పరిశ్రమ, మరియు సురోక్ మధ్య రకం థియేటరు శివన్ అనుపేరుతో 613 సీట్లకు సరిమితమై, యీ యేడాది మూడవ విభాగంలో తయారు కాగలదు. ఈ కాంప్లెక్స్ యొక్క 2వ అంతస్తులో నాలుగవ థియేటరును కూడా తగిన యేర్పాటు చేయబడియున్నది. 70 ఎం. ఎం. థియేటర్ సత్యం, మరియు సుందరం, థియేటర్, క్రింది భాగంలో వుంటూన్నవి. శివన్ థియేటర్ రెండవ అంతస్తులోయేర్పాటై వుంది. టిని బాల్కనీ మూడవ అంతస్తు నందున్నది. ఈ థియేటర్లయొక్క అద్భుతమైన కలియిక—వివిధ రకములైన సీట్ల సరిమితులతో, ఒకే ఆధ్యాపకుడు క్రింద అన్ని రకములైన సౌఖ్యములతో వివిధ రకములైన ఆనందమును పొందుటకు వీలు కలిగించును. 70 ఎం. ఎం. సత్యం, మరియు సుందరం ప్రారంభోత్సవం తేదీ 21—4—74 అరుసబడును.

ముద్రాసు నగరములోని ఒక పెద్దభాగము 1802 వరకు వెంకటగిరి సంస్థానమునకు చెందియుండెనని చెప్పుదు యిచ్చట అప్రస్తుతంగా వుండదు. 1802 తరువాత యీ ప్రాంతములో ఈస్టిండియా కంపెనీకిచెందిన రాబర్ట్ క్లైవునకు స్వాధీనం చేయబడినది. ముద్రాసు నగరములోని అనేక సాంఘిక, మరియు లోకోపకారమైన సంస్థలతో వెంకటగిరి సంస్థానము వారికి సంబంధం కలిగి వుంటూంటేడిది. అటువంటి వానిలో యిప్పటి తిరువాన క్లబ్ భవనము ఒకటి ముద్రాసు రేస్ క్లబ్ అభివృద్ధికి కూడా వెంకటగిరి సంస్థానం వారి భారీగా సహకరించిరి. వెంకటగిరి సంస్థానం వారిదాతృత్వములో నెలకొల్పబడ లాభము పొందిన అనేక సంస్థలు నేటి దిన్ని యీ ముద్రాసు నగరమునందు చూడవచ్చు.

శుభాభినందనలు

స్వామి & సౌరిరాజ్

170—171. దేవరాజ మొదలియార్ వీధి ముద్రాసు-3 ఫోన్ : 36654.

ఎస్‌గ్రేస్ చేయబడిన అద్దములు గాజులు, సన్‌గ్లాస్, లామినేటెడ్ షీట్లు, టేకు & కమర్షియల్ ప్లైవుడ్, గీతిటెక్, ఫ్యులైమన్, బ్లాక్‌బోర్డు వగైరా వ్యాపారులు.

స్టాకిస్టులు : మెః ప్రకాష్ మిరర్ కం. బొంబాయి
మెః కాపిటోస్ యిండియా (ప్రై) లిః.
మెః ఇండియన్ ప్లైవుడ్ మాన్యుఫాక్చరింగ్ కం. లిః.

శ్రీ వెంకటగిరి రాజాగారి

ప్రత్యేకమైన చలన చిత్రశాలల

ప్రారంభోత్సవ శుభసమయమున

మా హృదయపూర్వక శుభాకాంక్షలు!

సత్యం | సుందరం

70 ఎం.ఎం. ఏర్‌కండిషన్డ్ | ఏర్‌కండిషన్డ్

★

లోపలి అలంకరణలు మరియు కలప పనులు నిర్వహించినవారు:

ఎ.ఆర్.ఎస్. వుడ్ వర్క్స్

61, ఆండివరి నగర్ 5వ వీధి, ముద్రాసు-600026.

ఫోన్ : 420985

శ్రీ వెంకటగిరి రాజా వారిచే

తిరువికా రోడ్డు, వైట్ జండ్ లైట్స్, ముద్రాసు-6 లో

అపూర్వంగా నిర్మించబడిన రెండు చలనచిత్రశాలలు

సత్యం & సుందరం

21-4-74 తేదీన

ప్రారంభింపబడినది

కేంద్ర సమాచార శాఖామాత్యులు గౌ॥ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారిచే

ప్రారంభింపబడినది

తమిళనాడు కార్మిక శాఖామాత్యులు గౌ॥ శ్రీ కె. రాజారాం గారు

అధ్యక్షత వహించిరి

శ్రీ వెంకటగిరి రాజాగారి

సత్యం & సుందరం

చలనచిత్రశాలలతో మాకు గల సన్నిహిత సంబంధములను గర్విస్తూ

వారి ప్రారంభోత్సవ శుభ దినమున మా శుభాకాంక్షలు అందజేస్తున్నాము!

★

ఎం. ఎస్. రాజారామన్

ఇంజనీర్స్ & బిల్డర్స్

11, విద్యోదయ, 1 క్రాస్ రోడ్, టి. నగర్,

ముద్రాసు-17. ఫోన్ : 444839

ముద్రాసు పబ్లిక్ వర్క్స్ రిజిస్టర్డు 1వ క్లాసు కంట్రాక్టర్లు అన్ని రకముల భారీ సివిల్ పనులు, మిల్ కాంప్లెక్స్, షీలక్స్ ఎర్ కండిషన్ థియేటర్లు, హోటళ్ళు, నివాస భవనములు, కాలనీలు మరియు ఎలెక్ట్రికల్ పనులయందు స్పెషలిస్టులు.

ప్రారంభ చిత్రము

సత్యం 70 ఎం ఎం. ఏర్‌కండిషన్డ్

చలనచిత్రశాలలో తేది 22-4-74 నుండి రోజు 3 ఆటలు

హృషికేశ్ ముఖర్జీ వారి "నమక్ హరాం" హిందీ రంగుల చిత్రం

రాజేష్‌ఖన్నా మరియు అమితాబ్‌బచన్ సినిమా మరియు రేఖాలతో కలిసి నటించిన ఉత్తమ చిత్రం.

ప్రారంభ చిత్రము

సుందరం 35 ఎం.ఎం. ఏర్‌కండిషన్డ్ చలనచిత్రశాలలో

తేది 22-4-74 నుండి-ప్రతి దినం 4 ఆటలు 11.30, 2.45, 6.15, 9.45.

కృష్ణ, విజయనిర్మల,
జగ్గయ్య, గుమ్మడి నటించిన మీనా (తెలుగు)

డైరెక్షన్ : విజయ నిర్మల